ప్రజాశక్తి

బుధవారం 13 సెప్టెంబర్ 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

సాగుకు ఉప్పునీరే దిక్కు..!

- తీరప్రాంత భూముల్లో కష్టంగా మారిన వ్యవసాయం
- ఎత్తిపోతల పథకాలు నిర్మించాలని రైతుల విజ్ఞప్తి

దుక్కులు దున్ని ఖాళీగా వదిలిపెట్టిన పొలాలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలోని చినగంజాం, వేటపాలెం, చీరాల, బాపట్ల తదితర తీర ప్రాంత భూముల్లోని రైతులు దశాబ్దాల కాలంగా ఎక్కడికక్కడ దొరువులు తవ్వుకుని కుండపోతతో ఆకుకూరలు, కూరగాయల మొక్కలు, పూల తోటలు సాగు చేసేవారు. ఆర్థిక స్తోమత గల రైతులు చిన్న పాటి బోర్లు వేసుకుని పంటల సాగు ప్రధానంగా వేరుశనగ సాగు చేస్తూ వస్తున్నారు. కొంత కాలంగా సముద్రతీర ప్రాంతాల్లో రొయ్యల చెరువుల సాగు, హేచరీల ఏర్పాటు, సముద్రంలో ఆటుపోట్ల కారణంగా తీరప్రాంతం నుంచి ఎగువప్రాంత భూముల్లోని జలాలు ఉప్పు నీరుగా మారుతూ వచ్చాయి. ఈ కారణంగా తీర ప్రాంతంలోని భూగర్బ జలాలతో పంటల సాగు చేయడం రైతులకు కష్టమవుతూ వచ్చింది. అందువల్ల సముద్రతీర ప్రాంత భూముల్లో పంటల సాగు కోసం ఎత్తిపోతల పథకాలను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

గతంలో చీరాల ప్రాంతంలో తోటవారిపాలెం, అక్కాయిపాలెం లాంటి ఎత్తిపోతల పథకాలతో సాగునీరు అందించే కృషి జరిగింది. సకాలంలో వర్షాలు కురిసి ఎగువనుంచి సమృద్ధిగా నీరు వస్తే ఎత్తిపోతల పథకాల ద్వారా వరి సాగు లేదా ఆరుతడి పంటల సాగు చేసేవారు. ఈ నేపథ్యంలో దశాబ్దాల కాలంగా తీరప్రాంత ఇసుక భూములకు ఎత్తిపోతల ద్వారా నీరు అందించాలని రైతులు కోరుతున్నారు. కానీ నూతనంగా పథకాలేవీ అమలులోకి రాలేదు. దీంతో వర్షాలు పడితేనే కొద్ది పాటి పంట.. లేకపోతే పొలాలను బీడు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా వేటపాలెం మండలంలోని పాపాయిపాలెం, రామాపురంలోని కొంతమేర ఇసుక పొలాలున్న రైతులు, చీరాల మండలంలోని కీర్తివారిపాలెం, వాకావారిపాలెం రైతులు దశాబ్దాలుగా ఎత్తిపోతల పథకాల కోసం ఎదురుచూస్తున్నారు. వీరంతా వర్షాధారం మీదే పంట పొలాలు సాగు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వర్షాలు పడితేనే పంటలు అరకొర పండుతున్నాయని ఇక వర్షాలు లేకపోతే తమ పొలాలు బీడు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతాల్లో సుమారు ▶ 3లో

నియోజకవర్గాల సమీక్షల్లో

గరం..గరం..

- బాలినేనికి న్యాయం జరగలేదన్న ఒంగోలు నియోజకవర్గ నేతలు
- విజయసాయిరెడ్డి ఎదుటే బాహాబాహీకి దిగిన సంతనూతలపాడు నియోజకవర్గ నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న విజయసాయిరెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

వైసిపి దక్షిణ జిల్లాల కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి జిల్లాలోని నియోజకవర్గాల వారీగా మంగళవారం నాడు నిర్వహించిన సమీక్షలు గరంగరంగా మారాయి. సోమవారం ఉదయం నుంచి అర్ధరాత్రి వరకూ మంత్రి, ఎమ్మెల్యేలు, మాజీలతో విడివిడిగా భేటీలు జరిపిన విజయసాయిరెడ్డి మంగళవారం నాడు నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలతో పాటు మండలస్థాయి ప్రజాప్రతినిధులతో సమీక్షలు నిర్వహించారు. నియోజకవర్గాల్లో అన్ని రకాల సమస్యలను విజయసాయిరెడ్డి ఎదుట పార్టీ నేతలు గట్టిగానే మొరపెట్టుకున్నారు. ఎక్కువ నియోజకవర్గాల సమీక్షలు వాడివేడిగానే మారాయి. కొందరు అధిష్టానం పెద్ద ఎదుటే చొక్కాలు పట్టుకున్నారు. బాహాబాహీలకు దిగారు. మండలాల్లో పెత్తనం, పరిపాలనా వ్యవహారాలు, బదిలీలు, పార్టీ నేతలపైనే అక్రమ కేసులు, ప్రాధాన్యతలు, గుర్తింపు అంశాలపై గగ్గోలు పెట్టుకున్నారు. ఎమ్మెల్యేలపైనే మండలస్థాయి ప్రజాప్రతినిధులు ధ్వజమెత్తడం గమనార్హం. కొండపి, సంతనూతలపాడు నియోజకవర్గాల సమీక్షల్లో రెండు గ్రూపుల మధ్య వాడివేడిగా చర్చలు సాగాయి. ఒకరిపై ఒకరు విమర్శలు, ఆరోపణలు, ఫిర్యాదులు చేసుకోవడం జరిగింది. మొదట ప్రారంభమైన ఒంగోలు నియోజకవర్గ సమీక్షలో ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, పార్టీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి ఉన్నారు. ఈ సమావేశంలో మొదటి బాలినేని మాట్లాడుతూ పార్టీ పెట్టినప్పటి నుంచి తాను ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి పార్టీ కోసం పనిచేశామన్నారు. ఇటీవల కాలంలో తనకు పార్టీలో ఎదురవుతున్న ఇబ్బందులు, ప్రాధాన్యతలపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో నగర ▶ 3లో

జిల్లా పగ్గాలు బాలినేనికే..

విజయసాయిరెడ్డి స్పష్టీకరణ

జిల్లాలో వైసిపి పగ్గాలు బాలినేనికేనని దక్షిణ జిల్లాల కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో పార్టీలో ఏ నిర్ణయమైనా.. ఏ సమస్య వచ్చినా సీనియర్ నేత బాలినేని శ్రీనివాసరెడ్డి చూసుకుంటారన్నారు. ఆయనకే పూర్తి బాధ్యతలు అప్పగిస్తున్నామన్నారు. పార్టీలో అన్ని స్థాయిల్లో సమస్యలు, భిన్నాభిప్రాయాలు, సమన్వయ లోపాలపై చర్చించి పార్టీని బలోపేతం చేసేందుకు ఈ సమావేశాలు ఏర్పాటు చేశామన్నారు.

పశ్చిమ ప్రాంతాన్ని

శాశ్వత కరువు ప్రాంతంగా ప్రకటించాలి

- ఉపాధి హామీ పనులను 200 రోజులకు పెంచాలి
- జీవాలకు తాగునీటి అవసరాలు తీర్చాలి
- ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేయాలి
- పోరుబాట పాదయాత్రలో సిపిఎం నేతల డిమాండ్

ప్రజాశక్తి-పెద్దారవీడు

ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రకాశాన్ని శాశ్వత కరువు ప్రాంతంగా ప్రకటించాలని సిపిఎం నేతలు డిమాండ్ చేశారు. ప్రకాశం జిల్లా సమగ్రాభివృద్ధి కోసం సిపిఎం చేపట్టిన పోరుబాట-పాదయాత్ర పెద్దారవీడు మండలంలో కొనసాగుతోంది. తోకపల్లిలో మంగళవారం ఉదయం కదిలిన పాదయాత్ర గొబ్బూరు, దేవరాజుగట్టు, ఎస్ కొత్తపల్లి మీదుగా పెద్దారవీడు చేరుకుంది. పాదయాత్ర కొనసాగిన అన్ని గ్రామాల్లో ప్రజలు సమస్యలపై ఏకరవు పెట్టారు. పాదయాత్ర బృంద నాయకుడు జివి.కొండారెడ్డి పొలాల్లోని రైతులతో, కర్షకులతో, గొర్రెలు-మేకలు పెంపకందారులతో మాట్లాడారు. వారి సమస్యలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా పెద్దారవీడు బస్టాండు సెంటరులో ఏర్పాటు చేసిన సభలో జివి కొండారెడ్డి మాట్లాడారు. పశ్చిమ ప్రాంతంలో సాగు వర్షాధారంపై ఆధారపడిందన్నారు. అతివృష్టి ▶ 3లో

రైతులతో మాట్లాడుతున్న సిపిఎం బృందం

సిపిఎం బృందానికి అర్జీ ఇస్తున్న గ్రామస్తులు

మాట్లాడుతున్న దామచర్ల జనార్ధన్

ఎన్ని కుట్రలు చేసినా

చంద్రబాబును అడ్డుకోలేరు

- ప్రజాదరణ ఓర్వలేకే అక్రమ అరెస్టు
- నిరసన కార్యక్రమాలలో భాగస్వాములు కావాలి
- టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్‌రావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వైసిపి ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా మచ్చ లేని తమ నాయకుడు నారా చంద్రబాబు నాయుడును అడ్డుకోలేరని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్‌రావు పేర్కొన్నారు. ప్రజలలో తెలుగుదేశం పార్టీకి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక అక్రమ అరెస్టు చేశారని, భవిష్యత్తులో వడ్డీతో సహా చెల్లిస్తామని తెలిపారు. స్థానిక బృందావనం కళ్యాణ మండపంలో మంగళవారం ఉమ్మడి ప్రకాశం జిల్లా టిడిపి విస్తృత స్థాయి సమావేశం మంగళవారం జరిగింది. సమావేశానికి టిడిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ 2019లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ దేశంలోనే నెంబర్ 1గా నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. సైకో జగన్ రెడ్డి పాలనలో ఇసుక, మద్యం, రేషన్ బియ్యం, ఖాళీ స్థలాలను దోచుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీకి ప్రజలలో ఆదరణ ఉందని, లోకేష్ చేసే పాదయాత్రకు ప్రజలు నీరాజనాలు పడుతున్నారన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రజా సమస్యలు, ప్రాజెక్టులపై చేపట్టిన యాత్రకు విశేష స్పందన లభిస్తోందన్నారు. ప్రజలలో టిడిపికి వస్తున్న ▶ 6లో

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

ప్రజశక్తి - చీరాల

ప్రకతి వ్యవసాయం ద్వారా రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చునని చీరాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి తెలిపారు. మహిళా రైతులకు ప్రకృతి వ్యవసాయంపై మంగళవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకతి వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ ప్రకతి వ్యవసాయం ద్వారా కిచెన్ గార్డెన్‌లో ఆకుకూరలు పెంచే విధానంపై అవగాహన కల్పించారు. రసానిక ఎరవులకు బదులు సేంద్రీయ ఎరువులు ఉపయోగిస్తే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు. అనంతరం కషాయం తయారీపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చీరాల డివిజన్ ప్రకతి వ్యవసాయ ఎంటి. భారతి,ప్రకతి వ్యవసాయ మండల ఎల్ఐ నాగేశ్వరరావు, ఎల్‌సి ఆర్‌పిలు కవితా, శిరీషా, స్వరూప,పద్మజా, శ్రీలత, శ్రావణి, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు

విజేతలకు అభినందనలు

చీరాల : నెల్లూరు జిల్లా కావలిలో ఈ నెల 9, 10 తేదీల్లో రాష్ట్రస్థాయి రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో బాపట్ల జిల్లా బాలికల జట్టు తృతీయ స్థానంలోనిలిచింది. ఈ సందర్భంగా విజేతలను ప్రేమ హాస్పిటల్ ఎమ్‌డి, షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఐ.బాబూరావు మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ బాపట్ల జిల్లా బాలికలు రాష్ట్రస్థాయిలో మూడోస్థానం సాధించడం అభినందనీయమన్నారు.

CHANGE OF NAME

I **TIRUVEEDHI JAYASANTHI** (Old Name) W/o **THIRIVEEDHI JANARDHANARAO** R/o 3-84F R/o 3-84F East Kodigudla Padu Village Pamuru Mandal, Prakasam District, Andhra Pradesh, Pin: 523108, have changed my name to **THIRIVEEDHI JAYA SANTHI** (New Name) Here afterv my name is known as **THIRIVEEDHI JAYA SANTHI**

CHANGE OF NAME

I **TIRUVEEDHI JANARDHANA RAO** (OLD NAME) S/o **CHENNAIAH** R/o 3-84F East Kodigudla Padu Village Pamuru Mandal, Prakasam District, Andhra Pradesh, Pin: 523108, have changed my name to **THIRIVEEDHI JANARDHANARAO**. (New Name) Here afterv my name is known as **THIRIVEEDHI JANARDHANARAO.**

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO 401/2022

సొంతం రాఘవరెడ్డి .. పిటిషనర్/వాది

ఎదిరి

కందుల సురేంద్రరెడ్డి .. రెస్పాండెంట్/ప్రతివాది

To,

ప్రతివాది వివరములు

కందుల సురేంద్ర రెడ్డి తండ్రి లేట్ రమణారెడ్డి,
వయస్సు 33 సంవత్సరాలు, హౌస్ నెం:
8-19-49/2, 8వ వార్డు, 19వ బ్లాక్, క్రొత్త పేట వారి వీధి, ఫారెస్ట్ ఆఫీస్ వెనుక, గిద్దలూరు టౌన్,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పైO.Sలో అనగా O.S.NO: 401/2022 పైన కనబర్చిన అడ్రస్ కు సదరు ఉ.వాలో కోర్టు వారు ఎన్ని పర్యాయములు సమన్లు పంపిన మీరు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున సదరు ఉ.వాలో నీ పై కోర్టు వారు 27-09-2023వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరు పైన తేదీన ఉదయం గం 10.30 నిమిషాలకు మీరు స్వయముగా గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ కోర్టుకు హాజరయ్యి మీ ఆక్షేపణలు ఉన్న యెడల పైన తేదీన తెలియజేసు కొనవలెను. అట్లు తప్పిన యెడల సదరు దావాను కోర్టువారు పరోక్షంగా విమర్శించి తీర్మానించెదరని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
దాసరి సంగీతరావు,
పిటిషనర్ / వాది తరుపు న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం. 9849832808

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO : 416/2022

బత్తుల సిద్దిశ్వరయ్య .. పిటిషనర్ / వాది

ఎదిరి

కందుల సురేంద్రరెడ్డి .. రెస్పాండెంట్ / ప్రతివాది

To,

ప్రతివాది వివరములు

కందుల సురేంద్ర రెడ్డి తండ్రి లేట్ రమణారెడ్డి,
వయస్సు 33 సంవత్సరాలు, హౌస్ నెం:
8-19-49/2, 8వ వార్డు, 19వ బ్లాక్, క్రొత్త పేట వారి వీధి, ఫారెస్ట్ ఆఫీస్ వెనుక, గిద్దలూరు టౌన్,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పైO.Sలో అనగా O.S.NO: 416/2022 పైన కనబర్చిన అడ్రస్ కు సదరు ఉ.వాలో కోర్టు వారు ఎన్ని పర్యాయములు సమన్లు పంపిన మీరు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున సదరు ఉ.వాలో నీ పై కోర్టు వారు 13-10-2023వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరు పైన తేదీన ఉదయం గం 10.30 నిమిషాలకు మీరు స్వయముగా గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ కోర్టుకు హాజరయ్యి మీ ఆక్షేపణలు ఉన్న యెడల పైన తేదీన తెలియజేసు కొనవలెను. అట్లు తప్పిన యెడల సదరు దావాను కోర్టువారు పరోక్షంగా విమర్శించి తీర్మానించెదరని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
దాసరి సంగీతరావు,
పిటిషనర్ / వాది తరుపు న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం. 9849832808

దావా సమను

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS: 295/2022

Between:-

రాజా లిఖిత్ సిద్ధార్థ being minor Rep. by his next friend guardian father
రాజా చరణ్‌కుమార్ ....వాది

మరియు

ముప్వల సుబ్రమణ్యం ..... ప్రతివాది

To

ముప్వల సుబ్రమణ్యం S/o లేటు ఆంజనేయులు
H.No.12-31, పర్చూరు, బాపట్ల జిల్లా..

పై నంబరు గల దావాను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు దావా సమన్లు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది. 20-09-2023 న ఉ.10-30 ని. లకు వాయిదా ఉన్నందున మీరు స్వయము గా గానీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల పరోక్ష మునందు దావాను విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది : 20-09-2023 ఇట్లు

రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH.శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

మహారాజశ్రీ పొదిలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. NO.22/2022

IN

A.R.C. NO.33/2019

CCKR. Chits & Finance(p) Ltd
.... డి.హెచ్.ఆర్/ పిటీషనర్/వాది.

వర్సెస్

Varikuti venkata Rami Reddy & 2 others .... రెస్పాండెంట్లు/ప్రతివాదులు.

To

రెస్పాండెంట్ చిరునామా

JDR 3.
Yenimi Reddy Bala Koti Reddy,
S/o Anki Reddy, Finance business,
C/o Sri Lakshmi Towers main Road,
Viswanadhapuram,podili (Po & MD)
Prakasam district.

పై నెంబరు పిటిషన్ లోని పిటిషనర్ వాది పిటిషన్ పరిహారం నిమిత్తము పిటిషన్ దాఖలు చేసి రెస్పాండెంట్ మరియు ప్రతివాదికి నోటీసులు పంపగా వాటిని తీసుకొనందున పేపర్ ప్రకటన ద్వారా పిటిషన్ యొక్క నోటీసులు జారీ అగుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. మీకు నోటీసులు జారీ ఆగు నిమిత్తం వాయిదా తేది 09-10-2023 అయి యున్నది. సదరు తేది ఉదయం 10.30 నిమిషాలకు శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా వకీలు గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేనియెడల మీ పరోక్షమున తీర్మానించదరు అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

పొదిలి
తేది : 12.09.2023 ఇట్లు
ఉడుముల లక్ష్మీరెడ్డి BA,BL
పిటిషనర్/వాది తరపున అడ్వకేట్
పొదిలి,ప్రకాశం జిల్లా
సెల్ నెం.9440202059

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.NO : 757/2022

IN

O.S.NO : 401/2022

సొంతం రాఘవరెడ్డి ..పిటిషనర్/వాది

ఎదిరి

కందుల సురేంద్రరెడ్డి .. రెస్పాండెంట్/ప్రతివాది

To,

ప్రతివాది వివరములు

కందుల సురేంద్ర రెడ్డి తండ్రి లేట్ రమణారెడ్డి,
వయస్సు 33 సంవత్సరాలు, హౌస్ నెం:
8-19-49/2, 8వ వార్డు, 19వ బ్లాక్,
క్రొత్త పేట వారి వీధి, ఫారెస్ట్ ఆఫీస్ వెనుక,
గిద్దలూరు టౌన్, గిద్దలూరు మండలం,
ప్రకాశం జిల్లా.

నీ పైన I.A.NO: 757/2022 IN O.S.NO: 401/2022 పైన కనబర్చిన అడ్రస్ కు సదరు I.A లో కోర్టు వారు ఎన్ని పర్యాయములు సమన్లు పంపిన మీరు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున సదరు I.A లో నీ పై కోర్టు వారు 27-09-2023వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరు పైన తేదీన ఉదయం గం 10.30 నిమిషాలకు మీరు స్వయముగా గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ కోర్టుకు హాజరయ్యి మీ ఆక్షేపణలు ఉన్న యెడల పైన తేదీన తెలియజేసుకొనవలెను. అట్లు తప్పిన యెడల సదరు పిటిషన్‌ను కోర్టువారు పరోక్షంగా విమర్శించి తీర్మానించెదరని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
దాసరి సంగీతరావు,
పిటిషనర్ / వాది తరుపు న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం. 9849832808

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.NO : 798/2022

IN

O.S.NO : 417/2022

దుగ్గి శ్రీనివాసులు .. పిటిషనర్/వాది

ఎదిరి

కందుల సురేంద్రరెడ్డి .. రెస్పాండెంట్/ప్రతివాది

To,

ప్రతివాది వివరములు

కందుల సురేంద్ర రెడ్డి తండ్రి లేట్ రమణారెడ్డి,
వయస్సు 33 సంవత్సరాలు, హౌస్ నెం:
8-19-49/2, 8వ వార్డు, 19వ బ్లాక్, క్రొత్త పేట వారి వీధి, ఫారెస్ట్ ఆఫీస్ వెనుక,గిద్దలూరు టౌన్,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

నీ పైన I.A.NO:798/2022 IN 417/2022 పైన కనబర్చిన అడ్రస్‌కు సదరు I.Aలో కోర్టు వారు ఎన్ని పర్యాయములు సమన్లు పంపిన మీరు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున సదరు I.Aలో నీ పై కోర్టు వారు 15-09-2023వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరు పైన తేదీన ఉదయం గం 10.30 నిమిషాలకు మీరు స్వయముగా గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ కోర్టుకు హాజరయ్యి మీ ఆక్షేపణలు ఉన్న యెడల పైన తేదీన తెలియ జేసుకొనవలెను. అట్లు తప్పిన యెడల సదరు పిటిషన్ ను కోర్టువారు పరోక్షంగా విమర్శించి తీర్మానించెదరని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
దాసరి సంగీతరావు,
పిటిషనర్ / వాది తరుపు న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం. 9849832808

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO : 417/2022

దుగ్గి శ్రీనివాసులు .. పిటిషనర్/వాది

ఎదిరి

కందుల సురేంద్రరెడ్డి .. రెస్పాండెంట్/ప్రతివాది

To,

ప్రతివాది వివరములు

కందుల సురేంద్ర రెడ్డి తండ్రి లేట్ రమణారెడ్డి,
వయస్సు 33 సంవత్సరాలు, హౌస్ నెం:
8-19-49/2, 8వ వార్డు, 19వ బ్లాక్,
క్రొత్త పేట వారి వీధి, ఫారెస్ట్ ఆఫీస్ వెనుక,
గిద్దలూరు టౌన్, గిద్దలూరు మండలం,
ప్రకాశం జిల్లా.

పైO.Sలో అనగా O.S.NO: 417/2022 పైన కనబర్చిన అడ్రస్ కు సదరు O.S లో కోర్టు వారు ఎన్ని పర్యాయములు సమన్లు పంపిన మీరు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున సదరు O.Sలో నీ పై కోర్టు వారు 15-09-2023వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరు పైన తేదీన ఉదయం గం 10.30 నిమిషాలకు మీరు స్వయముగా గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ కోర్టుకు హాజరయ్యి మీ ఆక్షేపణలు ఉన్న యెడల పైన తేదీన తెలియజేసుకొనవలెను. అట్లు తప్పిన యెడల సదరు దావాను కోర్టువారు పరోక్షంగా విమర్శించి తీర్మానించెదరని ఈ నోటీసు ద్వారా తెలియజేయడ మైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
దాసరి సంగీతరావు,
పిటిషనర్ / వాది తరుపు న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం. 9849832808

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.NO 793/2022

IN

O.S.NO 416/2022

బత్తుల సిద్దిశ్వరయ్య .. పిటిషనర్/వాది

ఎదిరి

కందుల సురేంద్రరెడ్డి ..రెస్పాండెంట్ / ప్రతివాది

To,

ప్రతివాది వివరములు

కందుల సురేంద్ర రెడ్డి తండ్రి లేట్ రమణారెడ్డి,
వయస్సు 33 సంవత్సరాలు, హౌస్ నెం:
8-19-49/2, 8వ వార్డు, 19వ బ్లాక్, క్రొత్త పేట వారి వీధి, ఫారెస్ట్ ఆఫీస్ వెనుక, గిద్దలూరు టౌన్,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

నీ పైన I.A.NO: 793/2022 IN O.S.NO: 416/2022 పైన కనబర్చిన అడ్రస్ కు సదరు I.A.లో కోర్టు వారు ఎన్ని పర్యాయములు సమన్లు పంపిన మీరు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున సదరు I.A లో నీ పై కోర్టు వారు 13-10-2023వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరు పైన తేదీన ఉదయం గం 10.30 నిమిషాలకు మీరు స్వయముగా గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ కోర్టుకు హాజరయ్యి మీ ఆక్షేపణలు ఉన్న యెడల పైన తేదీన తెలియజేసుకొనవలెను. అట్లు తప్పిన యెడల సదరు పిటిషన్‌ను కోర్టువారు పరోక్షంగా విమర్శించి తీర్మానించెదరని ఈ నోటీసు ద్వారా తెలియజేయడ మైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
దాసరి సంగీతరావు,
పిటిషనర్ / వాది తరుపు న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం. 9849832808

మహారాజశ్రీ పొదిలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. NO.21/2022

IN

A.R.C. NO.35/2019

CCKR. Chits & Finance(p) Ltd
.. డి.హెచ్.ఆర్/పిటీషనర్/వాది.

వర్సెస్

Varikuti venkata Rami Reddy & 2 others .... రెస్పాండెంట్లు/ప్రతివాదులు.

To

రెస్పాండెంట్ చిరునామా

JDR 3.
Yenimi Reddy Bala koti Reddy,
S/o Anki Reddy, Finance business,
C/o Sri Lakshmi Towers main road,viswanadhapuram,podili (po&md)
Prakasam district.

పై నెంబరు పిటిషన్‌లోని పిటిషనర్ వాది పిటిషన్ పరిహారం నిమిత్తము పిటిషన్ దాఖలు చేసి రెస్పాండెంట్ మరియు ప్రతివాదికి నోటీసులు పంపగా వాటిని తీసుకొనందున పేపర్ ప్రకటన ద్వారా పిటిషన్ యొక్క నోటీసులు జారీ అగుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. మీకు నోటీసులు జారీ ఆగు నిమిత్తం వాయిదా తేది : 09.10.2023 అయియున్నది. సదరు తేది ఉదయం 10.30 నిమిషాలకు శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా వకీలు గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేనియెడల మీ పరోక్షమున తీర్మానించదరుఅని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

పొదిలి
తేది : 12.09.2023 ఇట్లు
ఉడుముల లక్ష్మీరెడ్డి BA,BL
పిటిషనర్/వాది తరపున అడ్వకేట్
పొదిలి,ప్రకాశం జిల్లా
సెల్ నెం.9440202059

మహారాజశ్రీ పొదిలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. NO.23/2022

IN

A.R.C. NO.36/2019

CCKR. Chits & Finance(p) Ltd
.. డి.హెచ్.ఆర్/ పిటీషనర్/వాది.

వర్సెస్

Varikuti venkata Rami Reddy & 2 others .... రెస్పాండెంట్లు/ప్రతివాదులు.

To

రెస్పాండెంట్ చిరునామా

JDR 3.
Yenimi Reddy Bala koti Reddy
S/o Anki Reddy, Finance business
C/o Sri Lakshmi Towers mainroad,
Viswanadhapuram,podili (po&md)
Prakasam district

పై నెంబరు పిటిషన్‌లోని పిటిషనర్ వాది పిటిషన్ పరిహారం నిమిత్తము పిటిషన్ దాఖలు చేసి రెస్పాండెంట్ మరియు ప్రతివాదికి నోటీసులు పంపగా వాటిని తీసుకొనందున పేపర్ ప్రకటన ద్వారా పిటిషన్ యొక్క నోటీసులు జారీ అగుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. మీకు నోటీసులు జారీ ఆగు నిమిత్తం వాయిదా తేది 09-10-2023 అయి యున్నది .సదరు తేది ఉదయం 10.30 నిమిషాలకు శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా వకీలు గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేనియెడల మీ పరోక్షమున తీర్మానించదరుఅని ఇందుమూలముగా తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

పొదిలి
తేది : 12.09.2023 ఇట్లు
ఉడుముల లక్ష్మీరెడ్డి BA,BL
పిటిషనర్/వాది తరపున అడ్వకేట్
పొదిలి,ప్రకాశం జిల్లా
సెల్ నెం.9440202059

నియోజకవర్గ సమీక్షల్లో గరం.గరం..

(మొదటిపేజీ తరువాయి)

నేతలందరూ ఒక్కసారిగా బాలినేనికి అనుకూలంగా నినాదాలు చేశారు. ఒంగోలు నగర నేతలందరూ ఒకటే చెప్పారు. పార్టీలో మొదటి నుంచీ ఎన్నో త్యాగాలు చేసిన బాలినేనికి న్యాయం జరగలేదని గగ్గోలు పెట్టారు. తామంతా ఆయన వెంటే ఉంటామన్నారు. ఎక్కువశాతం మంది ఇదే చెప్పారు. పార్టీ ఆవిర్భావం నుంచీ అన్ని రకాలుగా పార్టీ కోసం ఉన్న బాలినేనికి ఏ విషయంలోనూ న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి పదవి నుంచి తప్పించడంపైనా పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇక్కడ ఎంపీ మాగుంట, ఎమ్మెల్యేగా బాలినేని పోటీ చేస్తేనే పార్టీకి అన్నివిధాలా మేలు జరుగుతుందని పార్టీ నేతలు చెప్పారు. అనంతరం జిల్లాలో అంతా బాలినేనే పార్టీ వ్యవహారాలు చూసుకుంటారని విజయసాయిరెడ్డి ప్రకటించారు. దీంతో నగర నేతలు హర్షం వ్యక్తం చేసుకుంటూ బయటకు వచ్చారు.

సంతనూతలపాడు నేతల బాహాబాహీ

సంతనూతలపాడు నియోజకవర్గ సమావేశం గరంగరంగా మారింది. రెండు గ్రూపులూ విజయసాయిరెడ్డి ఎదుటే బాహాబాహీకి దిగారు. నువ్వెంత అంటే నువ్వెంత అంటూ చొక్కాలు పట్టుకున్నారు. ఒకరిపై ఒకరు దూషణలకు దిగారు. చీమకుర్తి ఎంపీపీతో పాటు సంతనూతలపాడు, నాగులుప్పలపాడు మండలాలకు చెందిన చెంచిరెడ్డి, పిచ్చిరెడ్డి తదితరులు మాట్లాడుతూ ఎమ్మెల్యే సుధాకర్‌బాబుకు మళ్లీ టిక్కెట్టు ఇస్తే గెలిపించుకుంటామన్నారు. వెంటనే నాగులుప్పలపాడు మండలంలోని రెండో గ్రూపు నేతలు అభ్యంతరం చెప్పారు. ఎంపీపీ కృష్ణారెడ్డి వర్గం ఎదురుదాడికి దిగింది. అమ్మనబ్రోలుకు చెందిన సుధాకర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మూడు గ్రూపులుగా పార్టీ విడిపోయిందన్నారు. పార్టీ నేతలపైనే అక్రమ కేసులు పెట్టించారని ఆరోపణలు చేశారు. ఇవిగో ఎఫ్ఐఆర్ కాపీలు అంటూ విజయసాయిరెడ్డికి చూపించారు. పార్టీ పరిస్థితి ఇలా మారిందన్నారు. నాగులుప్పలపాడు మండలంలో రెండేళ్లలో నలుగురు ఎంపిడిఒలను మార్చారని ఎంపీపీ ఆవేదన వ్యక్తం చేశారు. పాలన ఎలా సాగుతుంది? అభివృద్ధి ఎలా జరుగుతుందో చెప్పాలని నిలదీశారు. మాటలు పెరిగి ఓ దశలో రెండు గ్రూపులూ బాహాబాహీకి దిగాయి. పార్టీ నేతలు వారిని అదుపు చేశారు. ఇక్కడ పార్టీ పరిస్థితిపై విజయసాయిరెడ్డికే అయోమయ పరిస్థితి ఏర్పడింది. సంతనూతలపాడు నియోజకవర్గంలో ఎవరూ కూడా రెండోసారి గెలవలేదంటూ సీనియర్ నేత బాలినేని వ్యాఖ్యానించడం కూడా పార్టీ నేతల్లో చర్చగా మారింది. విజయసాయిరెడ్డి ఈ నియోజకవర్గ సమీక్షలో ముగింపులో సందిగ్ధంగానే ఉన్నారు.

– ఇక వైపాలెం నియోజకవర్గ సమీక్షలో రాజకీయంగా ఎటువంటి ఆరోపణలు లేవు. మంత్రి ఆదిమూలపు సురేష్ సమక్షంలో ఈ సమావేశం ప్రశాంతంగా జరిగింది. అందరూ మండలాల్లో నీళ్ల బిల్లులపై గగ్గోలు పెట్టారు. డబ్బులు రాక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇలాగైతే ఆర్థికంగా నష్టపోతామని, పార్టీకోసం కష్టపడ్డ వారే అప్పులపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు బాగానే ఉన్నాయని, అభివృద్ధి పనులు లేవన్నారు. మండలాల్లో రోడ్లకు కూడా నిధుల్లేవన్నారు. వెలిగొండ ప్రాజెక్టును పూర్తిచేయాలని, నిర్వాసితులకు పరిహారాలు, ప్యాకేజీలు వంటివి ప్రస్తావించారు. నిధులు విడుదల చేయాలని కోరారు.

– కొండపి నియోజవర్గ సమీక్ష ముందురోజు రాత్రే వాడివేడిగా జరిగింది. ఇక్కడా రెండు గ్రూపులూ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. కేసులు, గొడవలు, గ్రూపు తగాదాలు తదితర విషయాలు ఎక్కువగా సమావేశంలో చర్చకు వచ్చాయి. ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు, మాజీ ఇన్‌ఛార్జి డాక్టర్ వెంకయ్య గ్రూపులూ ఒకరిపై ఒకరు ఫిర్యాదులు, ఆరోపణలు చేసుకున్నారు.

– మార్కాపురం సమీక్ష వాడివేడిగా సాగింది. సమావేశంలో ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, వెన్నా హనుమారెడ్డి వర్గీయులు కలిసి 200 మంది పాల్గొన్నారు. నియోజకవర్గం అంతటా కలిపి 50 మందికి అవకాశం ఇవ్వగా ఆ పార్టీలో గ్రూపు నాయకులు తమ తమ అనుచరులతో 200 మంది హాజరయ్యారు. ఈ సమీక్షలో వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయాలనే డిమాండ్ వచ్చింది. కాంట్రాక్టర్లకు బిల్లులు జాప్యం, తాగునీటి సరఫరా చేసిన ట్యాంకర్ల యజమానులకు బిల్లులు చెల్లింపులో జరిగిన జాప్యంపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి కుటుంబీకులకు చురకలు తప్పలేదు. మీరు చేసే పనుల వల్ల ఎమ్మెల్యేకు మంచిపేరు రావాలే తప్ప చెడ్డ పేరు రాకూడదని ఆయన మామ మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డిని, సోదరుడు కృష్ణమోహన్‌రెడ్డిని విజయసాయిరెడ్డి హెచ్చరించారు. పలు ఆరోపణలు అధిష్టానం వద్ద ఉన్నాయని, జాగ్రత్తగా ఉండాలని హితవు పలికారు. పెద్దిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డికే ఆ నియోజకవర్గంలో ఎమ్మెల్యేపై గానీ, నేతలపై గానీ ఎటువంటి ఆరోపణలు చేయవద్దని విజయసాయిరెడ్డి హెచ్చరించారు. జయసాయిరెడ్డితో వెన్నా హనుమారెడ్డి, ఆయన సతీమణి ఇందిర మాట్లాడారు. జగన్ ఓదార్పు నుంచి తాము జగన్ వెంటే ఉన్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా మార్కాపురం నుంచి అవకాశం కల్పించాలని విజయసాయిరెడ్డిని కోరారు. డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ కూడా మార్కాపురం ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే పోటీ చేస్తానని చెప్పారు. మున్సిపల్ చైర్మన్‌గా రెండుసార్లు బరిలో దింపి తనను నష్టపరిచారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వకపోతే... మున్సిపల్ చైర్మన్ పదవిలో చివరలో రెండు సంవత్సరాలు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

– గిద్దలూరు నియోజకవర్గ సమీక్షలో ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు తిరిగి టిక్కెట్టు కేటాయించాలని నేతలు ఎక్కువ శాతం మంది కోరారు. గెలిపించుకుంటామన్నారు. ఈ సమీక్షలోనూ వాడివేడిగానే చర్చ సాగింది. కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఎస్సీలకు కేటాయించినప్పటికీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు నేటికీ ఆ పదవి భర్తీ చేయలేదని మాజీ జడ్పీటీసీ దేశవాత్ వెంకటలక్ష్మి సమావేశంలో వాపోయారు. ఎమ్మెల్యే రాంబాబు తనను ఐవీ రెడ్డి మనిషివి అంటున్నాడని బేస్తవారిపేట వైసీపీ నాయకుడు బొల్లా బాలిరెడ్డి సమావేశంలో ప్రస్తావించారు. అర్ధవీడు మండలానికి చెందిన ఓ నేత ప్లకార్డు పట్టుకొని ఎమ్మెల్యేపై అసమ్మతి తెలియజేయడానికి ప్రయత్నించగా పార్టీ లైన్ దాటొద్దంటూ బాలినేని గట్టిగా హెచ్చరించారు. దీంతో ఆయన కూర్చున్నారు. దీంతో మిగతా నేతలు కూడా మెత్తబడ్డారు.

–దర్శి నియోజకవర్గ సమీక్ష ప్రశాంతంగా సాగింది. ఆఖరులో నిర్వహించిన ఈ నియోజకవర్గ సమీక్షల్లో ఎమ్మెల్యే మద్దిశెట్టితో పాటు జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొన్నారు. మండలస్థాయి నేతలందరూ పార్టీ అధిష్టానం ఎవరికి టిక్కెట్టు ఇస్తే వారికి చేస్తామని చెప్పారు. ఇక్కడ టిక్కెట్టు కోసం సిట్టింగు ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్‌తో పాటు మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి గట్టి ప్రయత్నాల్లో ఉన్నారు. దీంతో మండల స్థాయి నేతలందరూ ఎవరికివారే జాగ్రత్తగా మాట్లాడారు. పార్టీ ఎవరికి టిక్కెట్టు ఇస్తే వారికే చేస్తామన్నారు. తాళ్లూరు జడ్పీటీసీ మాత్రం ఎమ్మెల్యేకు తిరిగి టిక్కెట్టు ఇవ్వాలని కోరారు. పార్టీ నేత విజయసాయిరెడ్డి చివరిగా అధిష్టానం ఎవరికి కేటాయిస్తే వారికే చేయాలని చెప్పడంతో సమావేశం ముగిసింది.

పశ్చిమ ప్రాంతాన్ని శాశ్వత కరువు ప్రాంతంగా ప్రకటించాలి

(మొదటిపేజీ తరువాయి)

లేదా అనావృష్టి కొనసాగుతోందన్నారు. ఏటా కరువుతో రైతన్నలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను మార్కాపురం డివిజన్‌లో ఏడాదికి 200 రోజులకు పెంచాలన్నారు. దినసరి కూలి రూ.600 చెల్లించేలా ఉపాధి హామీ పథకంలో చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కనీస వేతనం రూ.600 ఇవ్వాలని తీర్మానించిన సంగతి తెలిసిందేనన్నారు. ఇక్కడ ప్రజలకే కాదు... మూగ జీవాలకు సైతం తాగునీటి సమస్య జటిలమైందన్నారు. వేలాదిగా గొర్రెలు, మేకలు ఉన్నాయన్నారు. కేవలం తాగునీటి అవసరాల కోసం కిలోమీటర్ల దూరం జీవాలను తోలుకు పోవాల్సి వస్తోందన్నారు. ఉపాధి హామీ పథకంలో ప్రభుత్వ భూముల్లో నీటి తొట్లను ఏర్పాటు చేయాలన్నారు. తొట్లలో ట్యాంకర్ల ద్వారా నీటిని నింపాలన్నారు. తద్వారా జీవాలకు తాగునీటి అవసరాలు తీర్చినట్లు అవుతుందన్నారు. ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ప్రాంతంలో వ్యవసాయ కూలీలు, కౌలు రైతులు అధికంగా ఉన్నారన్నారు. వారందరికీ వ్యవసాయం చేసేందుకు సొంత భూమి లేదన్నారు. అలాంటి వారందరికీ ప్రభుత్వ భూములను కుటుంబానికి 3 ఎకరాలకు తగ్గకుండా పంపిణీ చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా పలుమార్లు భూ పంపిణీ జరిగినా ఇంకా 1.30లక్షల ఎకరాల ప్రభుత్వ భూమి మిగిలి ఉందన్నారు. ఆ భూమిని పంపిణీ చేస్తే ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందన్నారు. ఈ సమస్యలన్నింటికీ ఒక్కటే పరిష్కారం ఉందన్నారు. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును తక్షణమే పాలకులు పూర్తి చేయాలన్నారు. ఎన్నికల వాగ్దానంగా వెలిగొండను వాడుకోవడం సిగ్గు చేటన్నారు. ఇక్కడ కరవు పరిస్థితులను చూసైనా పాలకులు వెలిగొండపై దయ చూపాలని కోరారు. పాదయాత్రలో డికెం రఫి, కంకణాల ఆంజనేయులు, వెల్లంపల్లి ఆంజనేయులు, వినోద్, బి.రఘురామ్, మాల్యాద్రి, బి కల్పన, కంకణాల రమాదేవి పాల్గొన్నారు.

పాదయాత్రలో స్థానికుల సమస్యలను తెలుసుకుంటున్న సిపిఎం నాయకులు

సాగుకు ఉప్పునీరే దిక్కు!

(మొదటిపేజీ తరువాయి)

800 మంది రైతులు తమకు నూతనంగా ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేసి సాగునీరు అందజేయాలని కొన్నేళ్లుగా ప్రజాప్రతినిధులు, అధికారులకు అనేక వినతిపత్రాల ద్వారా విన్నవించుకుంటూ వస్తున్నారు. కానీ ఇవేవీ అమలుకు నోచుకోలేదు. వీరంతా వర్షాధారం మీద ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. వర్షాలు పడ్డా ఎగువ నుంచి నీరు వస్తే లేదా వర్షాధారంపై ఆధారపడి మాత్రమే మొక్కజొన్న, వేరుశనగ, మినుము లాంటి ఆరుతడి పంటలు సాగు చేస్తున్నారు. ఈపురుపాలెం, వేటపాలెం స్ట్రయిట్‌కట్ లాంటి నీరు లభ్యత ఉన్న చోట్ల వద్ద లేదా పెద్ద వాగులపై ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేసి వాటి ద్వారా తమ పంట పొలాలకు సాగునీరు ఇచ్చినట్లయితే వరి సాగు లేదా ఇతర పంటలు వేసుకొని తమ జీవనం గడుపుతామని రైతులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేయడానికి అనుకూలంగా ఉన్న ప్రదేశాలను గుర్తించి వాటి ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు కృషి చేయాలని తీర ప్రాంత రైతులు కోరుతున్నారు.

CHANGE OF NAME

I, PERLA RADHA KRISHNA, (OLD NAME) S/o.Venkateswarlu, resident Of D.No.- Woollapalem, Binginapalli, Prakasam District, Andhra Pradesh. I have changed my name from PERLA RADHA KRISHNA to PERLA RADHA KRISHNA MURTHY (New Name) S/o. Venkateswarlu Hence forth I will be known as PERLA RADHA KRISHNA MURTHY Will be applicable for all purposes.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం.675/2022

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
గిద్దలూరు మెయిన్ బ్రాంచ్
రిప్రజెంటెడ్ బై ఇట్స్ చీఫ్ మేనేజర్, గిద్దలూరు .... వాది

వర్సెస్

సొప్పారపు రామక్రిష్ణ ......ప్రతివాది

ప్రతివాది అడ్రస్:
సొప్పారపు రామక్రిష్ణ, తండ్రి శ్రీనివాసులు
పొట్టిపల్లె గ్రామం, హెచ్/ఓ.దద్దవాడ, కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది నీకు కోర్టు నుండి సమన్లు పంపిన తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమేమనగా పై దావానందు నీకు ఏమైన అక్షేపణలుయున్న యెడల తేది:13-09-2023న ఉదయం 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ అక్షేపణలను తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

గిద్దలూరు పిడతల రాజశేఖరరెడ్డి
తేది:12.09.2023 పిటిషనర్/వాది తరుపు అడ్వకేట్, గిద్దలూరు.
సెల్ నెం.9948897433

అప్పుల బాధతో ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి-చీరాల

మృతురాలు అరుణ

పేదరికానికి ఆర్థిక ఇబ్బందులు, అప్పులు తోడవడంతో ఓ వివాహిత ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పట్టణంలోని వైకుంటపురంలో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..చీరాల వైకుంటపురంలో నివాసముంటున్న ఎం అరుణ (40) అనే వివాహిత బీడీపాటలు నిర్వహిస్తూ ఆర్థికంగా అప్పుల్లో కురుకుపోయింది. అయితే అప్పుల బాధలు తాళలేక తీవ్ర మనస్థాపానికి గురైన అరుణ ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకున్న ఒకటవ పట్టణ ఎస్ఐ జానీభాషా సంఘటనా స్థలానికి చేరుకొని మతదేహాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యుల నుంచి వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు.

స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్‌తో అధికారులు

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

ప్రజాశక్తి -బాపట్ల రూరల్

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకొని అపరాధ రుసుము విధించినట్లు బాపట్ల సెబ్ సిఐ సుంకర శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బాపట్ల మండలం పరిధిలోని పాండురంగాపురం గ్రామంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక తరలించడం చట్టరీత్యా నేరమని ఆయన పేర్కొన్నారు. ట్రాక్టర్ లో 5 టన్నుల ఇసుక ఉందని తెలియజేశారు. టన్నుకు రూ.2వేల చొప్పున ఐదు టన్నులకు రూ.10వేలు అపరాధ రుసుం విధించామని చెప్పారు. దీనిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్‌ను సెబ్ కార్యాలయానికి తరలించామన్నారు. వీరి వెంట సిబ్బంది పాల్గొన్నారు.

బైక్ ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-నగరం

బైక్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం నగరంలో చోటు చేసుకుంది. ఎస్ఐ డి రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం... ఎస్‌విఆర్‌ఎం కాలేజి గేటు ఎదురుగా సైకిల్‌పై వెళ్తున్న నిజాంపట్నం మండలం ముత్తుపల్లి గ్రామానికి చెందిన మెరుగుపాల వెంకటేశ్వర్లు (77)ను ఎదురుగా వస్తున్న వీరంకివారిపాలెంకు చెందిన మన్నెం సాయికృష్ణ బైక్‌ను అతివేగముగా, అజాగ్రత్తగా నడుపుతూ సైకిల్‌ను ఢీ కొట్టాడు. ఘటనలో వెంకటేశ్వర్లు తలకు, శరీరానికి రక్త గాయాలయ్యాయి. గాయపడ్డ అతనిని నగరం ప్రభుత్వ ఆసుపత్రిలో చూపించి, మెరుగైన చికిత్స కొరకు తెనాలి ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని ఎస్ఐ డి రామకృష్ణ తెలిపారు.

గురవయ్యకు నివాళి

ప్రజాశక్తి-కొండపి

అణగారిన ప్రజల హక్కులకై నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహించిన మహోన్నతమైన వ్యక్తి కామ్రేడ్ నన్నూరి గురవయ్య అని సిపిఐ నాయకుడు కొమ్ము రమేష్, ఆర్ లక్ష్మి అన్నారు. మంగళవారం మండలంలోని ముప్పరాజుపాలెం గ్రామంలో కామ్రేడ్ గురవయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ గురవయ్య ఆశయ సాధనకు కృషి చేయడమే మనం ఆయనకు ఇచ్చే ఘననివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ప్రభాకర్, పారాశరం శ్రీదర్, కల్లగుంట బ్రహ్మయ్య, దేపూరి బ్రహ్మయ్య, ఈశ్వరమ్మ, డి కోటయ్య, బలకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి 50 ఎకరాల్లో వరి మునక

కొద్దిపాటి వర్షానికే నీట మునిగిన వరి మాగాణి పొలాలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

కురిసిన కొద్దిపాటి వర్షానికే వందల ఎకరాలలో వరి పంట ముంపుకు గురవుతుంది. మురుగు నీటిపారుదల వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో వేలాది రూపాయలు వెచ్చించి సాగు చేసిన వరి పంట నీటి పాలవుతుంది. గత మూడు రోజుల క్రితం కురిసిన కొద్దిపాటి వర్షానికి భట్టిప్రోలు బాడవ పొలంలో సుమారు 50ఎకరాలకుపైగా నీట మునిగింది. మండలంలోని ఐలవరం పరిధిలో ఉన్న బాడవ పొలం ప్రతి ఏట అధిక వర్షాలకు ఏదో రూపంలో దెబ్బతింటూనే ఉంది. ఈ పొలాల్లో వర్షపు నీరు బయటికి వెళ్లేందుకు ఉన్న ప్రధాన మురుగు కాలువ లంక బీడు సమీపంలో పూడిపోవడం, కాలవకు అడ్డుగా పెద్ద పెద్ద చెట్టు విరిగిపడటంతో వర్షపు నీరు వెళ్లే పరిస్థితి లేదు. రోజుల తరబడి పొలాల్లో నీళ్లు నిల్వ ఉండటంతో వేసిన వరి నాట్లు దెబ్బతిని రైతులు నష్టపోతున్నారు. ఇప్పటికే వరి నాట్లు పూర్తి కావడంతో మరోమారు నాటేందుకు నారు అందుబాటులో లేదని, దెబ్బతిన్న పొలాన్ని ఏమి చేయాలో అర్థం కావటం లేదని రైతుల వాపోతున్నారు. 15రోజుల క్రితం వరి నాట్ల సమయంలో కురిసిన వర్షానికి వేసిన నాట్లు దెబ్బతినడంతో రెండవ విడత నాటు వేశామని, ప్రస్తుతం వర్షానికి పొలం ఒరుపుకు గురైందని చెబుతున్నారు. ఇప్పటికే ఎకరాకు దాదాపు రూ.10వేల వరకు వెచ్చించామని, మళ్లీ అప్పుచేసి సాగు చేద్దామన్న నారు దొరికే పరిస్థితి లేదని రైతు అందె మోహన్ ఆవేదన వ్యక్తం చేశారు.

పూడికతీతలు చేపట్టకపోవటమే కారణం

మురుగు కాలువలను ప్రొక్లైన్లతో పూడికతీత చేపడితేనే రైతులకు ప్రయోజనం కలుగుతుంది. మురుగు కాలువలను కూడా ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేపట్టడం వలన దానిలో యంత్రాలు వినియోగించే పరిస్థితి లేకపోవడంతో పూడిక అలాగే మిగిలిపోతుందని రైతులు అంటున్నారు. కూలీలకు ఉపాధిని కల్పించే ఉద్దేశం మంచిదే అయినప్పటికీ పెద్ద కాల్వల్లో పూడిక తీత మనుషులతో సాధ్యం కానిదని చెబుతున్నారు. డ్రైనేజీ అధికారులు కూడా మురుగు నీటిపారుదలపై ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని రైతులు చెబుతున్నారు. వర్షపు నీటిని తరలిస్తామని అధికారులు చెప్పిన హామీ అమలు కాలేదని అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగునీటి పారుదలకు మోక్షం కల్పించాలని రైతులు కోరుతున్నారు.

ప్రతి కుటుంబానికీ సంక్షేమం

వైసిపి అద్దంకి ఇన్‌ఛార్జి బాచిన కృష్ణచైతన్య

గడప గడపకు కార్యక్రమంలో కృష్ణచైతన్య

ప్రజాశక్తి- సంతమాగులూరు

సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాల పేరుతో ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందే విధంగా పరిపాలన చేస్తున్నారని శావ్ నెట్ కార్పొరేషన్ చైర్మన్, వైసిపి కన్వీనర్ బాచిన కృష్ణ చైతన్య అన్నారు. మండలంలోని సజ్జాపురం గ్రామంలోని బీసీ కాలనీ, ఎస్సీ కాలనీలో ఆయన గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రజలను కలిసి సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. పేద ప్రజలను సంక్షేమ పథకాల ద్వారా ఆదుకోవడం ప్రతిపక్ష పార్టీలు నచ్చడం లేదన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని ఆటంకాలు సృష్టించినా సంక్షేమ పాలన కొనసాగుతుందన్నారు. రాబోయే ఎన్నికలలో తిరిగి జగన్ మోహన్ రెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచి అనంతవరపు మార్తమ్మ, జడ్పిటిసి ఆడవి శ్రీనివాసరావు, వైసీపీ మండల కన్వీనర్ చింతా రామారావు, నాయకులు తేల్లప్రోలు వెంకటరావు, స్వాములు పాల్గొన్నారు.

'స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం' ఓ కట్టు కథ

ఏలూరి సాంబశివరావు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

టిడిపి అధినేత చంద్రబాబుపై ఎలాగైనా అవినీతి మరక వేసి జైలుకి పంపాలనే దుష్ట పన్నాగంతో స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్‌లో స్కాం జరిగిందని సీఎం జగన్ నేతృత్వంలో సిఐడి అధికారులు తప్పుడు కేసులు బనాయించారని టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆరోపించారు. జగన్‌పై ప్రజలలో వ్యతిరేకత రావడంతో ఓటమి తప్పదన్న భయంతోనే అక్రమ కేసులో ఇరికించారని విమర్శించారు. 38 కేసుల్లో జగన్ ముద్దాయిగా, అనేక కేసుల్లో ఏ1గా ఉన్నారని గుర్తు చేశారు. జగన్‌కు సంబంధించి ఈడీ, సీబీఐ రూ.5వేల కోట్లు జప్తు చేసిందని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఎక్కడా అవినీతి జరగలేదని అన్నారు. అసలు ఎలాంటి అవినీతికి ఆస్కారం లేని స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లో చంద్రబాబు తప్పు చేశారంటూ జగన్ అల్లిన కట్టుకథే అన్నారు. 10ఏళ్ల నుంచి బెయిల్ మీద ఉన్న వ్యక్తి తనకు అంటిన బురదను పక్క వారికి అంటించే ప్రయత్నం చేస్తున్నాడని మండిపడ్డారు. చంద్రబాబు అరెస్టుతో టిడిపి క్యాడర్‌ని మానసికంగా ఒత్తిడికి గురిచేసి రాష్ట్రవ్యాప్తంగా ఫారం 7ద్వారా టిడిపి సానుభూతిపరుల ఓట్లు తొలగించేందుకు వైసిపి నాయకులు కుట్రకు తెర లేపారన్నారు. అధికారం కోసం అడ్డదారులు తొక్కుతున్నారని అన్నారు. అధినేత నుండి గ్రామస్థాయి వరకు అందరినీ వేధింపులకు గురిచేస్తున్నారని అన్నారు. జగన్‌కుట్రలను టిడిపి కార్యకర్తలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు.

సిహెచ్‌సి సిబ్బంది సమావేశంలో ఎంపిపి చింతల సీనయ్య

పేదల ఆరోగ్యం కోసమే జగనన్న సురక్ష

ప్రజాశక్తి - నగరం

కార్పొరేట్ వైద్యం అందుకోలేని పేదల కోసం ప్రభుత్వమే జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని ఎంపిపి చింతల సీనయ్య అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో చిన్నమట్లపూడి, ధూళిపూడి గ్రామాల పిహెచ్‌సి వైద్య అధికారులు, ఎఎన్ఎంలకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 15నుండి ప్రారంభమయ్యే జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే పూర్తి చేయాలని అన్నారు. గ్రామాల్లో ప్రజలకు ప్రభుత్వ ఆరోగ్య సంక్షేమ పథకంపై అవగాహన కల్పించాలని కోరారు. బాధ్యతతో కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. ఈపాటికే జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సేవలందించిన అధికారులను అభినందించారు. వైద్య సిబ్బంది జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ నిర్వహణలో మండలానికి మంచి పేరు తేవాలని కోరారు. కరోన సమయంలో వైద్య సిబ్బంది చేసిన సేవలను గుర్తు చేస్తూ అభినందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో చక్రపాణి ప్రసాద్, ధూళిపూడి పిహెచ్సి సూపర్డెంట్ డాక్టర్ భవాని, చినమట్లపూడి పిహెచ్ సి సూపర్డెంట్ డాక్టర్ పి తులసి రాజేశ్వరి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వార్డులో పెన్షన్లు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ సూరగాని లక్ష్మి

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - చీరాల

ప్రభుత్వం అర్హత కలిగిన లబ్ధిదారులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని 5వ వార్డు కౌన్సిలర్ సూరగాని లక్ష్మీ అన్నారు. ఆమె వార్డులో మంగళవారం పర్యటించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు. ఆ వార్డులో నూతన పింఛన్లకు అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో సిఎం జగన్మోహన్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని అన్నారు. వృద్ధులకు విడతల వారీగా రూ.3వేల వరకు పెన్షన్ పెంచి బాసటగా నిలిచారని అన్నారు. అర్హత ఉండి పెన్షన్ రాని వాళ్లు ఉంటే దరకాస్తు చేసుకోవాలని కోరారు. ఏమైనా సమస్యలు తన దృష్టికి తేవాలని కోరారు. ఆమె వెంట సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఉన్నారు.

సేంద్రియ వ్యవసాయ పద్ధతులు వివరిస్తున్న ట్రైనర్ భారతి

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం

ప్రజాశక్తి - వేటపాలెం చిన్నగంజాం

రసాయన రహిత వ్యవసాయంతో సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చునని ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ పి భారతి అన్నారు. చిన్నగంజాం మండలంలోని చీరాల బైపాస్ రోడ్డు మధ్యలో ఉన్న పొలాలలో ప్రకృతి వ్యవసాయం ఎనీ టైం మనీ క్రింద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 365రోజులు ఆరోగ్యం, ఆదాయం వస్తుందని అన్నారు. 20 సెంట్లు ప్రకృతి వ్యవసాయ ప్లానింగ్ చేసుకోవాలన్నారు. ఈ పద్ధతిలో ఆకుకూరలు, దుంప, తీగ జాతి కూరగాయలు, మొక్కజొన్న పంటలను సేంద్రియ ఎరువులతో పండించే పద్ధతిని వివరించారు. ప్రకృతి వ్యవసాయం వలన అనారోగ్య భారిన పడకుండా ఆరోగ్యంతో పాటు ఆదాయము ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మీ, సుగుణ, అవ్వమ్మ పాల్గొన్నారు.

ధూళిపాళ్లను పరామర్శిస్తున్న గొట్టిపాటి రవి

గొట్టిపాటి పరామర్శ

ప్రజాశక్తి - అద్దంకి

అనారోగ్యంతో బాధపడుతూ ఒంగోలు ప్రకాశం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మండలంలోని నాగులపాడు గ్రామానికి చెందిన అద్దంకి ఎఎంసి మాజీ డైరెక్టర్ ధూళిపాళ్ల సుబ్బారావును ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ మంగళవారం పరామర్శించారు. ఎంఎల్ఎ వెంట పచ్చవ సింగయ్య, కరి పరమేష్ ఉన్నారు.

టిడిపి సమావేశానికి వెళుతున్న నేతలు

అరెస్టు అన్యాయం

ప్రజాశక్తి - చీరాల

చంద్రబాబును అన్యాయంగా జగన్ అరెస్టుచేయించి జైలుకు పంపారని టిడిపి ఇన్‌ఛార్జి ఎంఎం కొండయ్య పేర్కొన్నారు. ఒంగోలులో జరిగిన ఉమ్మడి ప్రకాశం జిల్లా టిడిపి విస్తృతస్థాయి సమావేశానికి చీరాల నుంచి కొండయ్య ఆధ్వర్యంలో టిడిపి నాయకులు హాజరయ్యారు. కొండయ్య మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డి ఓటమి భయంతోనే చంద్రబాబును అరెస్టు చేశారని అన్నారు. చంద్రబాబు ఎలాంటి అవినీతి మచ్చ లేకుండా ప్రజలకు సేవలందించాడని అన్నారు. ప్రజలు చంద్రబాబుకు అండగా ఉండాలని కోరారు. రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

పారిశుధ్యంపై ప్రత్యేక డ్రైవ్

ప్రజాశక్తి - వేటపాలెం

గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో చింతల రుతమ్మ అన్నారు. మండలంలోని కొత్తపేట, పాపాయిపాలెం పంచాయతీలలో పారిశుద్ధ్య పనులను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యంపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్, సున్నం నిల్వలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ప్రజారోగ్యంపై ఎలాంటి అలసత్వం వహించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పాపాయిపాలెం, కొత్తపేట గ్రామాలలోని చెత్త నుండి సంపద కేంద్రాలను పరిశీలించారు. ఆమె వెంట ఎంపీడీవో ఆఫీస్ సూపర్డెంట్ ఎంవిఎస్ శర్మ ఉన్నారు.

బడి ఈడు పిల్లలంతా బడిలోనే ఉండాలి

సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ ప్రసాద్

ప్రజాశక్తి - పంగులూరు

బడి ఈడు పిల్లలంతా బడిలో చదువుకునే విధంగా చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ శాఖ పీడీ, మండల ప్రత్యేక అధికారి ప్రసాద్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియోలో ఆయన మాట్లాడారు. 6నుండి 18సంవత్సరాల వయసున్న పిల్లలను అందరినీ పాఠశాలలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. నూటికి నూరు శాతం పాఠశాలలో హాజరు ఉండాలని కోరారు. బడిబయట ఉన్న పిల్లల వివరాలు సేకరించాలని అన్నారు. గ్రామాలలో పారిశుద్ధ్య పనులపై నేటి నుంచి స్పెషల్ శానిటేషన్ జరుగుతుందని అన్నారు. 30 నుండి ఆరోగ్య సురక్ష మొదలవుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామాంజనేయులు, ఎంఇఒ-2 జి వీరాంజనేయులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి యోగా పోటీలకు ఎంపిక

యోగా విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి - పంగులూరు

నవంబరు నెల 22 నుండి 26వరకు అస్సాం రాష్ట్రం గౌహతి పట్టణంలో జరిగే జాతీయ స్థాయి యోగా పోటీలకు మండలంలోని చందలూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల 6వ తరగతి చదువుతున్న, నాయపాము శృతి ఎంపికయింది. ఈ నెల9, 10తేదీలలో కర్నూలులో జరిగిన 48వ రాష్ట్రస్థాయి యోగ పోటీలలో నాయపాము శృతి ద్వితీయ స్థానం సాధించి జాతీయ స్థాయి యోగా పోటీలకు స్థానం సంపాదించింది. ఇదే పాఠశాలకు చెందిన ఎన్ హాసిని 12 - 14 సంవత్సరాల కేటగిరిలో ఐదవ స్థానం సాధించింది. ఈ పాఠశాల నుండి కర్నూలులో జరిగే రాష్ట్రస్థాయి యోగ పోటీలకు 10- 12 సంవత్సరాల విభాగంలో బాలికలలో నాయపాము శృతి, బాలురలో ఎం వెంకటేష్, 12 - 14 సంవత్సరాల విభాగంలో ఎన్ సుప్రియ, ఎన్ హాసిని పాల్గొన్నారు. ప్రతిభను కనపరిచిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయురాలు కె ప్రతిమ, హెచ్ఎం చందలూరు గిరిజ, గ్రామ పెద్దలు అడ్డగడ్డ సుబ్బయ్య, పెండ్యాల రామలింగస్వామి, వడ్డవల్లి వీరనారాయణ, బెల్లంకొండ దశరథ పాల్గొన్నారు.

'బత్తాయి'కి తెగులు.. రైతుకు దిగులు..

- వైరస్‌తో ఎండుతున్న చెట్లు
- నేల రాలుతున్న కాయలు
- రైతుల్లో ఆందోళన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

రైతులు ఆరుగాలం కష్ట పడడంతో పాటు లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి బత్తాయి తోటలు సాగు చేశారు. వైరస్, తెగుళ్లలో బత్తాయి చెట్లు ఎండిపోతున్నాయి. వాటిని బతికించుకునేందుకు రైతులు అల్లాడిపోతున్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని యర్రగొండపాలెం మండలంలో 720 ఎకరాలు, పుల్లలచెరువు మండలంలో 294 ఎకరాలు, త్రిపురాంతకం మండలంలో 938 ఎకరాలు, పెద్దారవీడు మండలంలో 251 మండలాలు, పెద్దదోర్నాల మండలంలో 196 ఎకరాల్లో రైతులు బత్తాయి తోటలను సాగు చేశారు. చెట్లు ఏపుగా పెరిగి కాపు దశకు చేరాయి. ఈ తరుణంలో వైరస్ సోకడంతో చెట్లు ఎండిపోతున్నాయి. వాటిని కాపాడు కునేందుకు వేలాది రూపాయలు ఖర్చు చేసి మందులు వినియోగిస్తున్న పయోజనం కనిపించడం లేదని రైతులు వాపోతున్నారు. యర్రగొండపాలెం మండలం అమాను గుడిపాడుకు చెందిన వెంకటేశ్వర్లు అనే రైతు ఐదు ఎకరాల్లో బత్తాయి తోటను సాగు చేశాడు. ఐదుఎకరాల్లో కలిపి మొత్తం 500 చెట్లు ఉన్నాయి. వైరస్ సోకడంతో అందులో సుమారు 150 చెట్లు ఎండి పోయినట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. త్రిపురాంతకం మండలం దువ్వలి గ్రామానికి చెందిన ఆంజనేయరెడ్డి అనే రైతు 10 ఎకరాల్లో బత్తాయి చెట్లు సాగు చేశాడు. వైరస్ కారణంగా కొన్ని చెట్లు ఎండి పోవడంతో వాటి స్థానంలో మళ్లీ కొత్తగా మొక్కలు వేశాడు. పుల్లలచెరువు మండలంలోని కవలకుంట్ల గ్రామానికి చెందిన సుబ్బారెడ్డి అనే రైతు కూడా ఆరెకరాల్లో బత్తాయి తోట సాగు చేశారు. చెట్లు అన్ని ఎండిపోవడంతో మళ్లీ మొక్కలు తెచ్చి నాటాడు. ఉద్యాన శాఖ అధికారులు సూచనల మేరకు చెట్లకు మందులు పిచికారీ చేసినా ఫలితం లేదని రైతులు వాపోతున్నారు. వైరస్ సోకడంతో చెట్టు పూర్తిగా ఎండి పోతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం బత్తాయి కాపు దశలో ఉందన్నారు. ఓ వైపు ధరలు తగ్గిపోవడంతో పాటు మరో వైపు చెట్లు ఎండి పోతున్నాయని రైతులు వాపోతున్నారు. ఇటీవల విద్యుత్ కోతలతో పాటు ఎండ తీవ్రతఎక్కువగా ఉండడంతో కొన్ని చెట్లు ఎండి పోయినట్లు రైతులు తెలిపారు. ఆకులు మడత పడి రోజురోజుకు చెట్లు ఎండు దశకు చేరుతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వందల కుటుంబాలు బత్తాయి పంటపై ఆధారపడి జీవిస్తున్నారు. బత్తాయి కాయలకు గిట్టుబాటు ధర లేకపోవడంతో నష్టాలు వస్తున్నట్లు రైతులు వాపోతున్నారు. ఎండిపోతున్న బత్తాయి చెట్లకు ప్రభుత్వం పరిహారం ఇచ్చి ఆదుకోవాలని రైతులు

తెగుళ్లు సోకడంతో ఎండిన బత్తాయి చెట్లు

చెట్లు ఎండిపోవడంతో నేలరాలిన బత్తాయి కాయలు

అద్దె చెల్లించలేదని... సచివాలయానికి తాళం

ప్రజాశక్తి- రాచర్ల

గత కొన్ని నెలలుగా అద్దె చెల్లించక పోవడంతో సచివాయాలనికి భవన యజమాని తాళం వేశాడు. ఈ ఘటన మండల పరిధిలోని చిన్నగాని పల్లెలో మంగళవారం చోటు చేసుంది. అందిన వివరాల ప్రకారం... చిన్నగానిపల్లెలో ఓ ఇంటిని అద్దెకు తీసుకొని అందులో సచివాయం నిర్వహిస్తున్నారు. అయితే గత కొన్ని నెలలుగా ఇంటి అద్దె, విద్యుత్ బిల్లులు చెల్లించలేదు. దీంతో ఇంటి సచివాలయానికి తాళం వేశారు. ఈ విషయం తెలుసుకున్న అధికారులు ఇంటి యజమానితో మాటా డారు. అనంతరం సచివాలయం తలుపులు తెరిపించారు.

దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

రైతు భరోసా పథకానికి అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఇన్‌ఛార్జి ఎఒ కంచం రాధ మంగళవారం ఓ పకటనలో తెలిపారు. రైతు భరోసా పథకానికి ప్రస్తుతం గ్రీవెన్స్ ఆప్షన్ ఓపెన్ అయినట్లు తెలిపారు. రైతు భరోసా నగదు పడని వారు, నూతనంగా వన్ బి ఖాతా వచ్చిన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. నూతనంగా వన్‌బి ఖాతా వచ్చిన వారు వెబ్లాండ్‌కు ఆధార్ లింక్ చేయించుకుని ఆధార్ కార్డు వన్ బి, ఫోన్ నంబర్‌తో తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ శాఖ సిబ్బందిని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని ఎఒ తెలిపారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మంగళవారం కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా కంటి వైద్య సిబ్బంది గురుస్వామి, హెరాల్డ్ మాట్లాడుతూ తలనొప్పి, మసకలు ఉన్న వారు వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. మంచి పోషకాహారం తీసుకోవాలన్నారు. సెల్‌ఫోన్, టివి చూడటం తగ్గించుకుంటే కంటి సమస్యలు రావని చెప్పారు. అనంతరం 700 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో 47 మందికి కళ్లజోళ్లు అవసరమని నిర్ధారించారు. వారికి త్వరలో ముఖ్యమంత్రి ఐ క్లిక్ ద్వారా కళ్లజోళ్లు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ఉపాధ్యాయులు సత్యనారాయణ, బాదరయ్య, పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

పోరు బాట-పాదయాత్ర

బహిరంగసభను జయప్రద్రం చేయండి

సిపిఎం పట్టణ కార్యదర్శి దగ్గుపాటి సోమయ్య

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మార్కాపురం పట్టణంలోని అమ్మవారిశాల వీధిలో సిపిఎం పోరుబాట- పాదయాత్ర బహిరంగ సభ బుధవారం సాయంత్రం నిర్వహిస్తున్నట్లు సిపిఎం పట్టణ కార్యదర్శి దగ్గుపాటి సోమయ్య తెలిపారు. బహిరంగ సభలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సోమయ్య మాట్లాడారు. ప్రకాశంను వెనుకబడిగా జిల్లాగా గుర్తించాలని, జిల్లా అభివృద్ధికి రూ.10 వేల కోట్ల ప్యాకేజీని ప్రకటించాలని, జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10నుంచి 23 వరకూ 14 రోజుల పాటు 300 కిలో మీటర్లు మేర సిపిఎం ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్ర బుధవారం సాయంత్రం మార్కాపురంలోకి ప్రవేశించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బహిరంగ సభ నిర్వహిం చనున్నట్లు తెలిపారు. బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె. ప్రభాకర్ రెడ్డి, అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు, పాదయాత్ర బృంద నాయకులు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి. కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. పట్టణ ప్రజలు, పురప్రముఖులు, ప్రజాసంఘాల నాయకులు, మేధావులు, కార్మికులు, కర్షక సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని బహిరంగ జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అధ్వానంగా పారిశుధ్యం

దుర్గంధంతో ప్రజల ఇక్కట్లు

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

మండల పరిధిలోని డిజిపేట గ్రామంలో పారిశుధ్యం అధ్వానంగా తయారైంది. అయినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పారిశుధ్య కార్మికులకు గత కొన్ని నెలలుగా జీతాలు చెల్లించలేదు. దీంతో వారు చెత్తను తొలగించడం లేదు. ఫలితంగా వీధుల్లో చెత్తా చెదారం పేరుకు దుర్వాసన వెదజల్లుతోంది. సచివాలయ , ఆర్‌బికె వెనకవైపు, బీసీ కాలనీకి వెళ్లే దారిలో పంచర్ షాపు వద్ద, ఎస్‌సి కాలనీలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద చెత్తచెదారం పేరుకు పోయింది. చెత్తకుప్పల్లో పందులు సంచరిస్తుండతో ఎక్కడ వ్యాధుల బారీన పడాల్సి వస్తుం దోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధుల్లో పేరుకు పోయిన చెత్తా చెదారం తొలగించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

చెత్తకుప్పలో స్వైర విహారం చేస్తున్న పందులు

విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తున్నదాతలు

విద్యార్థులకు నగదు బహుమతులు

ప్రజాశక్తి-తర్లుపాడు

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకూ చదువులో ప్రతిభ చూపి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు బిగ్‌హెల్ప్‌ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నగదు బహుమతులు అందజేశారు. 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకూ ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు రూ.300, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులకు రూ.200 వంతున నగదు బహుమతలు అందజేశారు. పదవ తరగతిలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు రూ.1000 రూపాయలు, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు రూ.500 వంతున నగదు అందజేశారు. బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ గోసు శ్రీనివాసులు, అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ వి.చంద్రశేఖరరెడ్డి, పాఠశాల ప్రధానో పాధ్యాయుడు ఎం.సుధాకర్ చేతుల మీదుగా విద్యార్థులకు నగదు బహుతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎవిఆర్. నేతాజీరెడ్డి, ఎం.రమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తులు పంపిణీ చేస్తున్న జయంత్ బాబు

క్రీడా దుస్తులు అందజేత

ప్రజాశక్తి-టంగుటూరు

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని టంగుటూరు సర్పంచి మద్దిరాల మమత, మాజీ సర్పంచి, ప్రముఖ వ్యాపారవేత్త బెల్లం జయంత్ బాబు తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు క్రీడా దుస్తులు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రీడల పట్ల శ్రద్ధ, అవగాహన కలిగి ఉండాలన్నారు. క్రీడలలో ప్రథమ గురువు పాఠశాల పిఇటి అని తెలిపారు. అనంతరం టంగుటూరు మాజీ సర్పంచి, ప్రముఖ వ్యాపారవేత్త బెల్లం జయంత్ బాబు ఆర్థిక సహకారం రూ12 వేలతో పాఠశాలలో సమావేశాల నిర్వహణకు అవసరమైన మైకును బహూకరించారు. రూ.15 వేల విలువైన క్రీడా దుస్తులను పాఠశాల పిఇటి నామా అరుణకు అందజేశారు. ఆలకూరపాడు జడ్‌పి హైస్కూల్ ఉపాధ్యాయుడు దామచర్ల శ్రీధర్ రూ. 8వేల విలువైన వాలీబాల్స్, త్రో బాల్స్, రింగ్ బాల్స్, లాంగ్ జంప్ కిట్లను విద్యార్థులకు బహూకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు దాతలు బెల్లం జయంత్ బాబుకు కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచి మక్కెన కోటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.తులసి ప్రభ, యాకోబు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

27న వైపాలెంలో స్పందన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలో ఈ నెల 27న జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహశీల్దారు రవీంద్రారెడ్డి మంగళవారం తెలిపారు. మండలపరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు తమ సమస్యలపై స్పందన కార్యక్రమంలో అర్జీలు అందజేసి పరిష్కరించుకోవాలని తహశీల్దారు సూచించారు.

ఎన్ని కుట్రలు చేసినా చంద్రబాబును అడ్డుకోలేరు..

(మొదటిపేజీ తరువాయి)

ఆదరణ చూసి ఓర్వలేక జగన్‌రెడ్డి తమ అధినేత చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయటం దుర్మార్గమన్నారు. పార్టీ అధినేతను అరెస్టు చేసి నాయకులను ఇబ్బందులు పెట్టాలని జగన్‌రెడ్డి కుట్ర పన్నుతున్నాడని విమర్శించారు. తాము పోలీస్ కేసులకు భయపడేది ఏమీ లేదన్నారు. చంద్రబాబు నాయుడును అరెస్టు నిరసిస్తూ బంద్ చేస్తుంటే తమపై 307 సెక్షన్‌లో కేసు పెట్టారని, షాపు మూయిస్తే 12 మందిపై పోలీసులు హత్యాయత్నం కేసు బనాయించారన్నారు. జగన్ రెడ్డి పోలీసులను అడ్డం పెట్టుకొని రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని విమర్శించారు. గత నాలుగున్నర ఏళ్ల కాలంలో రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారని, వాటిని ఏమి చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్‌రెడ్డి జైలుకెళితే తిరిగి బయటకు రారని తెలిపారు. టిడిపి హయాంలో అభివృద్ధిని కాంక్షిస్తే, వైసిపి ప్రభుత్వంలో అక్రమ కేసులు, హౌస్ అరెస్టులు, టిడిపి నాయకులు, కార్యకర్తలను ఇబ్బందుల పాలు చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికలలో కలసికట్టుగా పనిచేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఏ క్షణంలో ఎన్నికలు వచ్చినా కార్యకర్తలు అందుకు సిద్ధంగా ఉండాలని, ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 12 అసెంబ్లీ స్థానాలను గెలుస్తామనే ఆశాభావం వ్యక్తం చేశారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు జైలు నుంచి బయటకు వచ్చే వరకు జరిగే నిరసన కార్యక్రమాలలో నాయకులు, కార్యకర్తలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ అర్ధరాత్రి పూట మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుని దౌర్జన్యంగా అరెస్టు చేశారని, నిద్రాహారాలు లేకుండా చేశారన్నారు. 24 గంటలు జర్నీ చేయించటం, 10 గంటలు ఏమీ పెట్టకుండా తిప్పారన్నారు. 43 ఏళ్ళ కాలంలో అవినీతి లేని నాయకులు చంద్రబాబు నాయుడు అని చెప్పటంలో సందేహం లేదన్నారు. అక్రమ అరెస్టుపై జనసేన, వామపక్షాలైన సిపిఎం, సిపిఐ ఖండించాయంటే అది చంద్రబాబు గొప్పతనమన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. రైతాంగం వారి పిల్లలను చదివించుకొని ఉద్యోగ, అవకాశాలుకల్పించేందుకు చర్యలు చేపట్టారన్నారు. వైసిపి ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా చంద్రబాబు నాయుడు తట్టుకొని నిలబడ్డారని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. అందరూ కలసికట్టుగా పనిచేస్తే 150-160 సీట్లు వస్తాయని భావించామని, వైసిపి ప్రభుత్వ చేష్టలతో 175కి 175 సీట్లు గెలుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో దుర్మార్గ పాలన కొనసాగుతుందని, ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయిందన్నారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడిని అక్రమంగా అరెస్టు చేయటం దుర్మార్గమన్నారు. ప్రజలలో టిడిపికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక అక్రమ కేసు బనాయించి జైలు పాలు చేశారని తెలిపారు. సమావేశంలో కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, గిద్దలూరు ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి, కందుకూరు ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు, మార్కాపురం ఇన్‌చార్జి కందుల నారాయణ రెడ్డి, వై.పాలెం ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, సంతనూతలపాడు ఇన్‌ఛార్జి బిఎన్ విజయకుమార్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, ఒంగోలు నియోజకవర్గ పరిశీలకులు ఇనుకొండ సుబ్రహ్మణ్యం, చీరాల ఇన్‌ఛార్జి ఎంఎం కొండయ్య, మాజీ ఎంపిపి నాళం నరసమ్మ ప్రసంగించారు. తరువాత 'బాబుతో నేను' పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం బృందావనం కళ్యాణ మండపం నుంచి త్రోవగుంట అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. పోలీసులు అడ్డుకోవాలని చూసినా వారిని ఛేదించుకుంటూ టిడిపి నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగారు. కార్యక్రమంలో కొండపి పరిశీలకులు అడకా స్వాములు, వైవి సుబ్బారావు, శ్రీహర్షిణి విద్యా సంస్థల అధినేత గోరంట్ల రవి కుమార్, కామేపల్లి శ్రీనివాసరావు, పత్తిపాటి వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ పాల్గొన్నారు.

ప్రారంభానికి సిద్ధమైన ప్రభుత్వ వైద్యశాల

- ప్రహరీ, గేటు ఏర్పాటు చేయని వైనం

- డ్రైనేజీ వ్యవస్థ అంతంత మాత్రమే

ప్రారంభానికి సిద్ధమైన వైద్యశాల

ప్రహరీ ఏర్పాటు చేయని దృశ్యం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాలలో రూ.3 కోట్ల వ్యయంతో ప్రభుత్వం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని (ప్రభుత్వవైద్యశాలను) నిర్మించింది. పనులు పూర్తి కావడంతో వైద్యశాల ప్రారంభానికి సిద్ధమైంది. అయితే వైద్యశాల చుట్టూ ప్రహరీ నిర్మించలేదు. గేటు ఏర్పాటు చేయలేదు. డ్రైనేజీ వ్యవస్థ నిర్మించలేదు.108 వాహనం లోపలికి వచ్చే దారి కూడా లేదు. వైద్యశాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దినా సౌకర్యాలు లేకపోవడం పట్టణ ప్రజలు పెదవి విరుస్తున్నారు. దోర్నాల మండలంలో చెంచు గిరిజనులు, పేదలు ఎక్కువగా నివసిస్తున్నారు. వారి సౌకర్యార్థం నిర్మించిన ఈ వైద్యశాలలో కనీస సౌకర్యాలు లేకపోవడంతో వైద్యశాల నిరుపయోగంగా మారుతుందేమోనని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

నవజాతి శిశువులకు రక్షణ ఏదీ..

పేదలు వైద్యశాలకు వచ్చి కాన్పులు చేయించుకున్న తర్వాత ప్రహరి లేని కారణంగా తమ పిల్లలకు రక్షణ ఉంటుందో లేదోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఎవరైనా వచ్చి పిల్లలను ఎత్తుకెళ్లినా దిక్కెవరని ప్రశ్నిస్తున్నారు. కుక్కలు, పందులు ఎక్కువగా సంచరిస్తుండడంతో శిశువులకు రక్షణ ఉండదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రహరీ, గేటు నిర్మిస్తేనే ప్రయోజనమంటున్నారు. లేకుంటే రక్షణ లేక వైద్యం కోసం వచ్చిన రోగులు అవస్థలు పడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 108 వాహనం వైద్యశాలలోకి వెళ్లేందుకు కూడా సరైన రహదారి లేకపోవడంతో కొద్ది దూరంలోనే క్షతగాత్రులను దింపి లోనికి తీసుకెళ్లల్సి వస్తుందని పేర్కొంటున్నారు.

డ్రైనేజీ వ్యవస్థ ఏదీ..

రూ. మూడు కోట్ల వ్యయంతో నిర్మించిన వైద్యశాలకు డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగు నీరంతా ఒకే చోట ఆగి దుర్గంధం వెదజల్లే అవకాశం ఉంది.డ్రైనేజీ పైపులన్ని వైద్యశాల ముందు భాగంలో ఏర్పాటు చేశారు. వాహనాలు వాటి పైకి ఎక్కితే ట్యాంకు పగిలిపోయే అవకాశముంది. వైద్యశాలలో శవాలయం నిర్మించలేదు. దీంతో ఎవరైనా పోతే పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మార్కాపురం వైద్యశాలకు తీసుకెళ్లప తప్పదు. అందుకు రూ. 10 నుంచి రూ. 20 వేల ఖర్చు చేయాల్సి వస్తుంది. పేదలు ఇంత ఖర్చు పెట్టుకునే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో వైద్యశాలలో ప్రహరీ, గేటు, డ్రైనేజీ వ్యవస్థ శవాలయం లాంటి సౌకర్యాలు కల్పించి మెరుగైన సేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

వాహనాల వేగం తనిఖీ

ప్రజాశక్తి-పెద్దారవీడు

వాహనాల వేగాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

మండల పరిధిలోని గొబ్బూరు వద్ద జాతీయ రహదారి 544డిపై రవాణా శాఖ అధికారులు వాహనాల వేగాన్ని తనిఖీ చేశారు. స్పీడ్ గన్‌తో రాకపోకలు సాగించే వాహనాల వేగాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్‌టిఒ అమర్‌నాయక్, ఎంవిఐ మాధవరావు మాట్లాడుతూ అతివేగంగా కారణంగా ఎక్కువ సంఖ్యలో వాహనాల ప్రమాదాలు సంభవిస్తునట్లు తెలిపారు. అతివేగంగా ప్రయాణించే వాహనాల వివరాలు స్పీడ్ గన్‌లో నమోదు అవుతుందని తెలిపారు. సంబంధిత వాహన యజమానికి జరిమానా వివరాలు సంక్షిప్త సందేశం రూపంలో అందుతుందన్నారు.మద్యం, మత్తు పదార్థాలు సేవించి వాహనం నడపరాదని తెలిపారు. సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనం నడపరాదని సూచించారు. టర్నింగ్‌లు, రోడ్డు మలుపులు, జక్షన్లు, రోడ్ క్రాస్, రద్దీ ప్రదేశాల్లో వాహనాలను నిదానంగా నడపాలన్నారు. డ్రైవింగ్ చేసే ప్రతి వ్యక్తి లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వాహనాలు నడపి ప్రమాదాలు నివారణకు సహకరించాలన్నారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

ప్రజాశక్తి -కంభం రూరల్

పోటీలను ప్రారంభిస్తున్న ఎంపిపి తులసమ్మ

విద్యార్థులు చదువుతో పాటు ఆటలపై కూడా ఆసక్తి పెంచుకోవాలని ఎంపిపి చేగిరెడ్డి తులసమ్మ తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న మండల స్థాయి క్రీడా పోటీలను ఎంపిపి మంగళవారం ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుంటూ స్వయంగా ఆటల్లో పాల్గొని విద్యార్థులలో స్ఫూర్తిని నింపారు. అనంతరం పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు, ఎంపిపి మాల్యాద్రి మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక అభివృద్ధికి దోహద పడతాయని తెలిపారు. స్పోర్ట్స్ కోఆర్డినేటర్, పీడీ సుబ్రమణ్యం మాట్లాడుతూ మండల స్థాయి క్రీడల పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు నియోజక స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. నియోజక స్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు చేగిరెడ్డి ఓబుల్ రెడ్డి, సిఆర్‌పి మురళి, వివిధ పాఠశాలల పీడీలు,పిఇటిలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్నా డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్ రెడ్డి

పాదయాత్రకు సంఘీభావం

ప్రజాశక్తి-శింగరాయకొండ

వైఎస్. జగన్‌హన్‌రెడ్డి మళ్లీ సిఎం కావాలని కోరుతూ వైసిపి యువజన సంఘం మండల అధ్యక్షుడు శీలం రాము ఆధ్వర్యంలో పాత శింగరాయకొండ శ్రీవరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వద్ద నుంచి శ్రీశైలం శ్రీభ్రమరాంబిక మల్లికార్జునస్వామి దేవస్థానం వరకూ పాదయాత్ర చేపట్టిన విషయం తెలిసిందే. పాదయాత్ర 100 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా తర్లపాడు మండలం కలుజువ్వల పాడులో దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద మంగళవారం కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ అశోక్‌కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచి చుక్కా కిరణ్ కుమార్, కొండపి ఎఎంసి మాజీ చైర్మన్ రాపూరి ప్రభావతి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు నౌషాద్, చొప్పర వెంకన్న, రోశయ్య, శ్రీనివాస్‌రెడ్డి, హనుమంత రావు, అల్లా, ఉజ్వల్, సురేష్, శీలం శ్రీను, రమేష్ తదితరులు పాల్గొని పాదయాత్రకు సంఘీభావం తెలిపారు.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి-శింగరాయకొండ

వినాయక చవితి పండుగ సందర్భంగాపందిళ్ళు, మండపాలలో, వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఉత్సవాలు నిర్వహించే వారు తప్పని సరిగా ముందస్తు పోలీసు అనుమతి తీసుకోవాలి ఎస్ఐ టి.శ్రీరామ్ తెలిపారు. వినాయక చవితి పండుగ సందర్భంగా తీసుకోవాల్సిన నియమ నిబంధనలు గురించి మంగళవారం ఆయన వెల్లడించారు. వినాయక చవితి సందర్భంగా మండపం వద్ద నియమ నిబంధనలు, జాగ్రత్తలు తప్పని సరిగా పాటించాలన్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ అనుమతి తప్పని సరిగా తీసుకోవాలన్నారు. ఐదుగురు లేదా ఎక్కువ మంది కమిటీగా ఏర్పడి వారి యొక్క వివరాలు సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో అందజేయాలన్నారు. అగ్నిమాపక, విద్యుత్‌శాఖ అధికారుల అనుమతి పొందాలన్నారు. .నిమర్జన ఊరేగింపుకు అనుమతించిన సమయం, నిమర్జనకు కేటాయించిన ప్రదేశం మరియు ఊరేగింపునకు కేటాయించిన మార్గం తదితర నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. నిమజ్జనానికి వెళ్లే వాహనంలో మద్యం లేదా మత్తు పదార్థాలను సేవించిన వారు మైనర్లు ఉండరాదన్నారు. ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగే అవకాశం ఉంటే ముందుగానే పోలీసులకు తెలియపర చాలన్నారు.

టంగుటూరు : వినాయక చవితి పండుగను పురస్కరించుకొని వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ షేక్ ఖాదర్ బాషా తెలిపారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం ఆయన మాట్లాడారు. విగ్రహాలు ఏర్పాటు చేయు నిర్వాహకులు 5 లేదా అంతకన్నా ఎక్కువ మంది కమిటీగా ఏర్పడి సంబంధిత పోలీస్ స్టేషన్‌లో విగ్రహ ఏర్పాటుకు సంబంధించిన దరఖాస్తును అందజేయాలన్నారు. వివాదాస్పదమైన స్థలంలో విగ్రహాలు ఏర్పాటు చేయ రాద న్నారు. అదేవిధంగా వినాయక నిమజ్జనం తేదీ, ప్రదేశం, రూట్ మ్యాప్‌ను దరఖాస్తులో పొందుపరచాలన్నారు. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తప్పవన్నారు.

మెప్మా అధికారుల

నిర్లక్ష్యానికి నిరసనగా ధర్నా

- మోసపోయిన మహిళలకు న్యాయం చేయాలి
- మెప్మా అధికారులపై చర్యలు తీసుకోవాలి
- మహిళల ధర్నాకు సిపిఎం మద్దతు

ప్రజాశక్తి- రేపల్లె

నకిలీ గ్రూపులు సృష్టించి మహిళల పేరుతో అక్రమంగా రూ.కోటి రుణాలు కాజేస్తే బాధ్యులుపై చర్యలు తీసుకోకుండా, మోసపోయిన మహిళలుకి న్యాయం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మెప్మా అధికారులపై చర్యలు తీసుకోవాలని మెప్మా ఆఫీసులో మోసపోయిన మహిళలు, ఐద్వా మహిళా సంఘం ధర్నా నిర్వహించారు. ధర్నాకు మద్దతుగా సీపీఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సీహెచ్ మణిలాల్ మాట్లాడారు. దొంగ గ్రూపులు పేరుతో మెప్మా ఆర్పీ, అప్పటి సిబ్బంది రుణాల అవినీతికి పాల్పడిన విషయం 20రోజులు క్రితం వెలుగులోకి వస్తే ఇప్పటికీ శాఖాపరమైన విచారణ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. పోలీసులకు పిర్యాదు చేయాల్సిన మెప్మా జిల్లా అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల అవినీతికి పాల్పడ్డ ముద్దాయిలు స్వేచ్ఛగా తిరుగుతున్నారని అన్నారు. రెండు రోజుల్లో కేసు బుక్ చేస్తామన్న మెప్మా పిడి పదిరోజులైనా ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. బ్యాంకర్లతో మీటింగ్ ఏర్పాటు చేస్తామని, సొమ్ము రికవరీ చేయిస్తామని ఇచ్చిన హామీ ఒక్కటీ అమలు కాలేదని అన్నారు. దొంగ గ్రూపులతో రుణాలు కాజేశారని రుజువైనప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తమకు న్యాయం చేయాలని మెప్మా కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. మెప్మా పిడి వెంకట నారాయణ ఫోన్‌లో మాట్లాడారు. స్థానిక మెప్మా మేనేజర్ విజయ రెండు, మూడు రోజుల్లో సమస్య పరిష్కారం కోసం పూర్తి డిపార్ట్మెంట్ ఎంక్వయిరీ పూర్తి చేస్తామని తెలిపారు. ఆర్పీ ద్వారా డబ్బులు కట్టించడానికి ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. అప్పటి సిబ్బందిపై

మెప్మా కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న మహిళలు

శాఖ పరమైన చర్యలు తీసుకొంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. భవిష్యత్తులో అధికారులు చెప్పిన పద్ధతుల్లో వ్యవహరించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి షేక్ ఆశా, అధ్యక్షురాలు షేక్ జహీదా, గౌరవాధ్యక్షురాలు ఆర్ నాగమణి, ఉపాధ్యక్షులు కె నాంచారమ్మ, కోశాధికారి షబానా సుల్తానా, సిపిఎం నాయకులు కె ఆశీర్వాదం, కె రమేష్ పాల్గొన్నారు.

వైఎస్ఆర్ క్రాంతి పథంపై సమీక్షలో ఎపిఎం శ్రీనివాసరెడ్డి

అర్హులందరికీ ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కర్లపాలెం

అర్హులైన ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయం చేయడమే వైఎస్ఆర్ క్రాంతిపథం లక్ష్యమని ఎపిఎం శ్రీనివాసులురెడ్డి అన్నారు. స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తరచుగా గ్రామ సంఘాల సమావేశం జరగాలన్నారు. పుస్తకాల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. బ్యాంకులు ఇచ్చే రుణాల విషయంలో, రుణాలు చెల్లించే విషయంలో గ్రూప్ సభ్యులకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంతి పథం బాపట్ల ఏరియా కో ఆర్డినేటర్, డిపిఎం సుబ్బారావు, సిసిలు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో జనసైనికులు

జనసేన కార్యకర్తలను అడ్డుకున్న పోలీసులు

ప్రజాశక్తి - కొల్లూరు

జనసేన తలపెట్టిన చలో గుంటూరు కార్యక్రమానికి అనుమతి లేదని జనసేన నాయకులను కొల్లూరు పోలీస్ స్టేషన్‌లో అరెస్ట్ చేశారు. టిడిపి మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ పోలీస్ అధికారులతో మాట్లాడే సమయంలో ఘర్షణ వాతావరణం నెలకొన్నది. స్థానిక ఎస్సైపై అధికారులతో మాట్లాడి కొద్దిసేపటి తర్వాత సొంత పూసి మీద విడుదల చేశారు.

ఒలంపియాడ్ పరీక్ష పత్రాల ఆవిష్కరణ

ప్రజాశక్తి బాపట్ల రూరల్

ఆరోగ్యవంతమైన బాల్యం ద్వారా మంచి చదువుల్ని, మంచి భవిష్యత్తుని పొందవచ్చునని ఏఎంసీ బిళ్ళ మోజెస్ అన్నారు. డెటాల్ బనేగా స్వస్థ ఇండియా, విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన హైజిన్ ఒలంపియాడ్ ఎగ్జామ్ పేపర్లను మండలంలోని వెదుళ్ళపల్లి జెడ్‌పి హై స్కూల్లో మంగళవారం ఆవిష్కరించారు. జిల్లా వ్యాప్తంగా 5మండలాలలో ఎంపిక చేయబడిన 99 పాఠశాలలో హైజిన్ ఎడ్యుకేషన్ అందజేస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న మోజెస్

విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ఒలంపియాడ్ ఎగ్జామ్ ను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 4950మందికి ఈ పరీక్ష రాసినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఐదు విభాగాలలో నిర్వహిస్తున్న ఈ పరీక్ష విజేతలకు రూ.50వేలు, రూ.30వేలు, రూ.20వేలు ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు అందజేస్తారని తెలిపారు. ఎంఇఒ ఎస్ నిరంజన్ మాట్లాడుతూ శారీరక, మానసిక దృఢత్వం చదువులపైన ఎంతగానో ప్రభావాన్ని చూపుతోందని అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం విజయ్ కుమార్, డిబిఎస్ఐ స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ కుమారి, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మేనేజర్ విబి దాస్, సీఆర్పీలు పాల్గొన్నారు.

చేనేత సహకార సొసైటీకి పాలకవర్గం ఏర్పాటు కోరుతూ..

పాలకవర్గం ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

చేనేత సహకార సంఘాలకు పాలకవర్గం గానీ, ప్రత్యేక అధికారి గాని లేకపోవడంతో లావాదేవీలు లేక కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని, తక్షణం బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహశీల్దారు డి వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. 2018లో పూర్తయిన పాలకవర్గం గత ప్రభుత్వ పాలనలో నామినేషన్ బోర్డుతో కొనసాగగా ప్రస్తుత వైసిపి ప్రభుత్వం కూడా నామినేషన్ బోర్డులతోనే కాలయాపన చేసిందని ఆరోపించారు. ఆ బోర్డు కూడా ఏడాది జులై 6తో ముగిసిందని తెలిపారు. ప్రస్తుతం ఎలాంటి బోర్డు, ప్రత్యేక అధికారి లేకపోవడంతో నేత పని చేసిన కార్మికులకు సంఘాలలో సొమ్ము ఉన్నా డ్రా చేసి కార్మికులకు ఇచ్చే పరిస్థితి లేకుండా పోయిందని తెలిపారు. దీని వలన కార్మికులు ఉపాధికి దూరమయ్యారన్నారు. తక్షణమే బోర్డు ఏర్పాటు చేయకపోయినా కనీసం ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేసి కార్మికుల సమస్యలను తీర్చాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు మురుగుడు సత్యనారాయణ, గొట్టుముక్కల బాలాజీ, దీపాల సత్యనారాయణ, దొంతు కోటేశ్వరరావు, బట్టు నాగమల్లేశ్వరరావు, రామారావు, శంకర్రావు ఉన్నారు.

అక్టోబరులో జిల్లా స్థాయి సైన్స్ కాంగ్రెస్

ప్రజాశక్తి - బాపట్ల

పాఠశాల స్థాయి విద్యార్థినీ విద్యార్థుల్లో సృజనాత్మకత, విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తి పెంచేందుకు అక్టోబర్ నెలలో 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ నిర్వహిస్తున్నట్లు డిఇఒ పివిజే రామారావు తెలిపారు. డీఈఓ కార్యాలయంలో బాలల 31జాతీయ సైన్స్ కాంగ్రెస్ 2023 గోడ ప్రతులను ఆయన మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధి, ప్రచార పర్వంలో భాగంగా అనేక కార్యక్రమాలు రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి అప్ కాస్ట్, రాష్ట్ర పర్యావరణ అడవులు, శాస్త్ర సాంకేతిక శాఖకు చెందిన ప్రభుత్వ రంగ సంస్థ,

జిల్లా సైన్స్ కాంగ్రెస్ గోడపత్రిక ఆవిష్కరణ

జాతీయ శాస్త్ర సాంకేతిక సమాచార మండలి ఈ జాతీయ సైన్స్ కాంగ్రెస్‌ను నిర్వహిస్తున్నాయని అన్నారు. బాల్యదశ నుండి విద్యార్థులు సృజనాత్మకతను ప్రదర్శించాలని అన్నారు. శాస్త్రీయ పద్ధతుల ద్వారా సమస్యల పరిష్కారం దిశగా కృషిచేయాలని అన్నారు. బాల బాలికల్లో క్షేత్రస్థాయి పరిశీలన, సమాచార సేకరణ, సర్వే పద్ధతులు, విశ్లేషణ సామర్థ్యాన్ని ప్రోత్సహించాలని అన్నారు. విద్యార్థులు నూతన అంశాలను తెలుసుకొనేందుకు ఆసక్తితో ఉన్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం విద్యార్థులు విజ్ఞాన శాస్త్ర అంశాల పట్ల ఉత్సుకతతో ఉన్నారన్నారు. ప్రాథమిక స్థాయి నుంచే తరగతి గదిలో చిన్న చిన్న ప్రయోగాలు నేర్పడం ద్వారా మేథో సంపత్తి పెరుగుతుందని అన్నారు. పాఠశాల నుంచే శాస్త్రవేత్తలుగా అభివృద్ధి చేయవచ్చన్నారు. అన్ని పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్ లను విధిగా ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి సాదిక్ మహమ్మద్, సైన్స్ కాంగ్రెస్ బాపట్ల జిల్లా సమన్వయకర్త పి భానుచంద్రమూర్తి పాల్గొన్నారు.

స్కూల్‌లో వైద్యశిబిరం

మెడికల్ క్యాంప్

ప్రజాశక్తి - కొల్లూరు

స్థానిక శ్రీ సాయి వాసవి విద్యానికేతన్‌లో కొల్లూరు డాక్టర్ కృష్ణంరాజు హాస్పిటల్, గుంటూరు నట రాజ్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. శ్రీ సాయి వాసవి విద్యార్థులు 550మంది, కొల్లూరు గ్రామస్తులు 150మందికి వైద్యరీక్షలు చేశారు. డాక్టర్లు పి నటరాజ్, డాక్టర్ ఎస్‌కె వాలి, డాక్టర్ టి ప్రవీణ్, డాక్టర్ కృష్ణం రాజు వైద్యపరీక్షలు చేశారు.

14 నుండి ఆటల పోటీలు

ప్రజాశక్తి - పర్చూరు

పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో గేమ్స్ అండ్ స్పోర్ట్ అండర్- 14, 17 బాల బాలికలకు మండలంలోని నాగులపాలెం ఎస్ఎఫ్ఎస్ హైస్కూరు నందు జరుగుతాయని ఎంఇఒ పి వెంకటరామయ్య తెలిపారు. ఈనెల 14 ఉదయం పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు. పోటీలలో ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్, ఉన్నత పాఠశాలల బాలబాలికలు పాల్గొంటారని అన్నారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, టెన్నికాయిడ్, త్రోబాల్, బాడ్మింటన్, అథ్లెటిక్స్ పోటీలు జరుగుతాయని తెలిపారు. పోటీల నిర్వహణకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఆయా పాఠశాలల హెచ్ఎంలు బాధ్యత తీసుకుని విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు.

పారిశుధ్య నిర్వహణపై ఇంత నిర్లక్ష్యమా?

డిపిఒ రాంబాబు ఆగ్రహం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మురుగునీరు, పారిశుధ్య లేమితో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గత శుక్రవారం బాపట్ల డిపిఒ దాసరి రాంబాబు పరిశీలించారు. మురుగునీటిని తక్షణం బయటకు మళ్ళించాలని స్థానిక అధికారులకు సూచించారు. కానీ పంచాయతీ అధికారులు నేటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో మంగళవారం వచ్చిన ఆయన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచి తనకు ఏమీ పట్టినట్లుగా వ్యవహరిస్తుండటంతో తీవ్ర అసహనానికి గురయ్యారు. తక్షణమే పంచాయతీ పాలకవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేసి తనకు సమాచారం అందించాలని కోరారు. ఆ సమావేశానికి తాను హాజరవుతానని చెప్పారు. పంచాయతీలో లావాదేవులకు సంబంధించిన రికార్డులు కూడా పరిశీలిస్తామన్నారు. పారిశుధ్య నిర్వహణపై తక్షణ చర్యలు చేపట్టకపోతే అందరిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని కార్యదర్శి కోట శ్రీనివాసరావును హెచ్చరించారు. గ్రామంలో నిల్వ ఉన్న మురుగునీటిని బయటికి పంపేందుకు జెసిబి కోసం రెండు గంటల పాటు నిరీక్షించారు. ఎంతసేపటికి జెసిబి రాకపోవడంతో ఆగ్రహంతో వెళ్లిపోయారు. గ్రామంలో నెలకొన్న పరిస్థితిని కలెక్టర్ దృష్టికి

పారిశుధ్యంపై డిపిఒ రాంబాబు సమీక్ష

తీసుకువెళ్లి బాధ్యులపై చర్యలు తీసుకుంటానని తెలిపారు. తగిన నివేదికలు సిద్ధం చేసి పంపించాలని ఎంపీడీవో గుమ్మ చంద్రశేఖర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ రామచంద్రరావు, డ్రైనేజీ ఏఈ సువత్సల, కార్యదర్శి శ్రీనివాసరావు, పాలకవర్గ సభ్యులు కుక్కల భూషణరావు ఉన్నారు.

బిఎఆర్ డిగ్రీ కాలేజీలో నాక్ కమిటీ సభ్యుల పరిశీలన

ముగిసిన నాక్ కమిటీ పర్యటన

ప్రజాశక్తి - రేపల్లె

ఏబిఆర్ డిగ్రీ కళాశాలనలో నాక్ కమిటి పర్యటన ముగిసిందని కళాశాల ప్రిన్సిపాల్ రవిచంద్ర కుమార్ తెలిపారు. కళాశాల ఐక్యూ, ఏసి, ఎన్‌సిసి, మహిళా సాధికారత విభాగం, కేరీర్ గైడాన్స్ అండ్ ప్లేస్మెంట్ సెల్, క్రీడా ప్రాంగణం, విధార్థులకు అందుతున్న ఉపకార వేతనాలను నాక్ కమిటీ సభ్యులు పరిశీలించారు. కళాశాల అభివృది గురించి సలహాలు, సూచనలు రిపోర్టులో పొందుపరిచారు. వీడ్కోలు సభలో కమిటీ సభ్యులకు కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, విధ్యార్థినీ, విధ్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఏబిఆర్ ప్రభుత్వకళాశాల మంచి నాక్ గ్రేడ్ సాధిస్తుందని ప్రిన్సిపల్ టిసి రవిచంద్ర కుమార్ ఆశా భావం వ్యక్తం చేశారు.

మాట్లాడుతున్న డాక్టర్ కృష్ణశ్రీ

బోర్డు అనుమతి ఇచ్చిన మేరకే

పొగాకు సాగు చేసుకోవాలి

బోర్డు కేంద్ర కార్యాలయ మేనేజర్ ప్రొడక్షన్ డాక్టర్ కృష్ణశ్రీ

ప్రజాశక్తి-కొండపి

పొగాకు రైతులు పరిమిత పంట వేసుకొని అప్పుల ఊబిలోకి పోకుండా జాగ్రత్త పడాలని గుంటూరు పొగాకు బోర్డు కేంద్ర కార్యాలయం మేనేజర్ ప్రొడక్షన్ డాక్టర్ యం.కృష్ణశ్రీ పొగాకు రైతులకు సూచించారు. మంగళవారం ఐటిసి కంపెనీ వారి ఆద్వర్యంలో కొండపి పొగాకు బోర్డు కార్యాలయంలో పొగాకునారు మడులపై రైతులకు శిక్షణా కార్యక్రమం జరిగింది. శిక్షణా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేనేజర్ ప్రొడక్షన్ డాక్టర్ యం.కృష్ణశ్రీ హాజరై పొగాకు పంట నియంత్రణ ఆవశ్యకతను వివరించారు. ప్రత్యామ్నాయ పంటలను కూడా వేసుకోవాలని సూచించారు. 2022-23 సంవత్సరంలో వచ్చిన లాభాలను దృష్టిలో ఉంచుకొని అధిక ధరలకు పొలాలు కౌలుకు, బ్యారన్ లీజులకు తీసుకొని నష్టపోవద్దని రైతులకు తెలిపారు. ఈ సంవత్సరం వచ్చిన ధరలు రాబోయే సంవత్సరంలో ఉంటాయనే ఊహాగానాలు పెట్టుకోవద్దని, పరిమితంగా పొగాకు పంటను వేసుకొని లాబాలు పొందాలని చెప్పారు. ఈ సందర్భంగా కందుకూరు సిటిఆర్ఐ హెడ్ డాక్టర్ అనురాధ మాట్లాడుతూ పొగాకు నారుమడులలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. పొగాకు బోర్డు మేనేజరు ఎక్స్‌టెన్షన్ జి.దామోదర్ ట్రే నర్సరీల వలన కలుగు ప్రయోజనాలను వివరించారు. ఐటిసి కంపెనీ శాస్త్రవేత్త డాక్టర్ పి.వెంకటేశ్వం రావు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన పొగనారును నాటటం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో ఎస్‌జివో జి.సునీల్‌కుమార్, టి.సాయికుమార్, ఐటిసి కంపెనీ జనరల్ మేనేజర్ శివకుమార్, మార్కెటింగ్ మేనేజర్ ప్రవీన్, పొగాకు బోర్డు వేలం నిర్వహణాదికారి జి.శకుంతల, జె. తులసి పాల్గొన్నారు.

రైతులకు తప్పనిసరిగా

రుణాలు మంజూరు చేయాలి

బ్యాంకర్లతో కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పంటలు సాగు చేసిన రైతులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ తప్పనిసరిగా రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా ఆదేశించారు. జిల్లా స్థాయి బ్యాంకర్ల కమిటీ సమీక్షా సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో జరిగింది. సిసిఆర్‌సి కార్డుదారులైన కౌలు రైతులకు రుణ సదుపాయం కల్పించాలని కలెక్టర్ చెప్పారు. 68 వేల మందికి సిసిఆర్సి కార్డులు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రస్తుతం 482 మందికి కార్డులు ఇవ్వడం ఏమిటని బ్యాంక్ అధికారులను నిలదీశారు. రైతులకు అత్యధికంగా రుణాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్న నేపథ్యంలో ఆ విధంగా రుణం ఇవ్వలేకపోవడం ఏమిటని తీవ్ర అసంతప్తి వ్యక్తం చేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ప్రాధాన్యత రంగాలకు రూ.10,618 కోట్లు రుణాలు ఇవ్వాలని లక్ష్యం కాగా గడిచిన మూడు నెలల్లో రూ.4,024.21 కోట్లు రుణాలు ఇచ్చామన్నారు. అలాగే ప్రాధాన్యత లేని రంగాలకు రూ.1,243 కోట్లు ఇవ్వాల్సి ఉండగా, రూ.623.83 కోట్లు రుణాలు ఇచ్చామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తంగా రూ.11,861 కోట్లు రుణాలు ఇవ్వాలని లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. గడిచిన మూడు నెలల్లో రూ.4,648 కోట్లు రుణం పంపిణీతో 39.18శాతం పురోగతి సాధించామన్నారు. లక్ష్య సాధన వైపు ముందుకు వెళ్తున్నామని,

మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నందున విరివిగా రుణాలు ఇవ్వాలని ఆయన చెప్పారు.

పంట రుణాలు కౌలు రైతులకు తక్కువగా ఇవ్వడం ఏమిటని బ్యాంక్ అధికారులపై జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా తీవ్ర అసంతప్తి వ్యక్తం చేశారు. 258 బ్యాంక్ బ్రాంచీలతో బాపట్ల జిల్లాలో 27 బ్యాంకులు ఉండగా బ్యాంక్ కంట్రోలర్లు కేవలం ఎనిమిది మంది మాత్రమే హాజరవడంపై కలెక్టర్ మండిపడ్డారు. మరో సారి పునరావృతమైతే చర్యలు తీసుకుంటామన్నారు. గైర్హాజరైన వారిపై, రుణాల మంజూరులో పురోగతి లేని బ్యాంక్ అధికారులపై ఆర్బిఐకు నివేదిస్తామన్నారు. బ్యాంకు అధికారుల నిర్లిప్తతపై సంబంధిత డి ఆర్ ఓ, ఎల్‌డిఎంలు నివేదిక సిద్ధం చేసి ఆర్.బి.ఐ.కి పంపాలన్నారు. క్షేత్రస్థాయిలో పంటలు సాగు చేసుకుంటున్న కౌలు రైతుల అవసరతను గుర్తించాలన్నారు. రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ మీటింగ్లో నిర్ణయాలను అమలు చేయలేకపోతే బ్యాంకర్లు ఏం పని చేస్తారని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పంటలు సాగు చేస్తున్న వారిని వదిలిపెట్టి పట్టాదారులకు రుణం ఇచ్చామని కారణాలు చెబితే ఊరుకునేది లేదన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో రూ.153 కోట్లు రుణాలను కౌలు రైతులకిస్తే, బాపట్లలో కేవలం రూ.35 కోట్లు ఇవ్వడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. ముద్ర రుణాల మంజూరుపై ప్రజలకు అవగాహన కల్పించి విస్తతంగా రుణ సదుపాయం కల్పించాలన్నారు. బాపట్ల జిల్లాలో రూ.26,643.6 కోట్లు బ్యాంకులు వ్యాపారం చేయగా, రూ.9481.35 కోట్ల మేర జమ అయ్యిందని, అడ్వాన్సుల కింద రూ.17,162.25 కోట్ల నిధులు ఇచ్చామన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతను గుర్తించి బ్యాంకర్లు సహకరించాలని ఆయన సూచించారు. డిమాండ్ ఉన్న రంగాలలో శిక్షణ ఇవ్వాలని రూడ్‌సెట్ అధికారులను ఆయన ఆదేశించారు. సమావేశంలో ఎల్‌డిఎం కష్ణనాయక్, నాబార్డ్, రీజనల్ హెడ్ యూనియన్ బ్యాంక్ శంకరరావు, ఆర్‌బిఐ. మేనేజర్ శంకర్‌జిత్, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

వినాయక చవితి మండపాలకు

పోలీసు అనుమతి తప్పనిసరి

ఎస్‌పి మలికగర్గ్

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

వినాయక చవితి వేడుకలలో కీలకమైన పందిళ్లు/మండపాలు ఏర్పాటు కోసం సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ప్రకాశం జిల్లా ఎస్పీ మలికగర్గ్ తెలిపారు. రానున్న వినాయక చవితి వేడుకలు సందర్భంగా పాటించాల్సిన నియమ నిబంధనలు మరియు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తల గురించి ఒక ప్రకటనలో వెల్లడించారు. వినాయక చవితి సందర్భంగా గణేష్ విగ్రహ ప్రతిష్ఠ, పందిళ్ళు/మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి ఐదు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులతో కమిటీగా ఏర్పడి వారి వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్లో తెలియజేయాలి.

- పంచాయతీ/మున్సిపాలిటీ/ నగర పాలక సంస్థ లేదా ప్రయివేట్ స్థలాలలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకుంటే సంబంధిత స్థల యజమాని లేదా సంబంధిత విభాగపు అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. పోలీస్ అనుమతి లేకుండా విగ్రహాలు ఏర్పాట్లు చేయరాదు.
- వీటితో పాటు ఫైర్, విద్యుత్ శాఖల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. ఆయా విభాగాలు సూచించిన నియమ నిబంధనలకు అనుగుణంగా పందిళ్ళు/మండపాలు వద్ద ముందస్తుగా ఇసుక మరియు నీళ్ళను ఏర్పాటు చేసుకోవాలి.
- పందిళ్లు/మండపాలలో అగ్ని ప్రమాదాలు జరుగకుండా జాగ్రతలు తీసుకోవాలి. విద్యుత్ వైర్లను మరియు ప్రకాశవంతమైన లైట్ల వినియోగంలో జాగ్రత్తలు వహించాలి. ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ జరుగకుండా వైరింగ్ జాగ్రత్తగా చేయించుకోవాలి.
- గణేష్ ప్రతిమల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జన మార్గం మరియు విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను విధిగా తెలియజేయాలి. ఏవైనా మార్పులు ఉండే తక్షణమే స్థానిక పోలీస్ లకు తెలియపరచాలి.
- పందిళ్ళు/మండపాలు వద్ద శబ్ధకాలుష్య క్రమబద్ధీకరణ మరియు నియంత్రణ నింబంధనలు-2000 ప్రకారం స్పీకర్లను ఉపయోగించాలి. ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే వాడాలి.
- రాత్రి వేళల్లో మండపాల వద్ద విధిగా ఆర్గనైజింగ్ కమిటీ వారి ప్రతినిధులు కాపలా ఉండాలి. ఎవరికి వారు తగు భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలి. రాత్రి సమయాలలో పందిళ్లు/ మండపాలలో విలువైన వస్తువులు ఉంచరాదు.
- వినాయక పందిళ్లు గానీ, విగ్రహం పెట్టే ప్రదేశం గానీ రోడ్డుపైన ఉండరాదు. బ్యానర్లు/ఫ్లెక్సీలతో రోడ్డుపైన రాకపోకలకు అంతరాయం కలిగించరాదు. వినాయక చవితి ఉత్సవాల సమయంలో బాణసంచాలను ఉపయోగించరాదు.
- ఊరేగింపు సమయంలో పోలీస్ వారి అనుమతి లేకుండా వేషధారణలు, ఎక్కువ శబ్ధము వచ్చే వాయిద్యాలు అనగా డి.జే తదితరాలకు అనుమతి లేదు.
- వినాయక ఉత్సవ కమిటీ మెంబర్లు నిమజ్జనానికి ఉపయోగించే వాహనం యొక్క స్థితిని గమనించి మంచి కండిషన్లో ఉండే బండిని మరియు లైసెన్స్ ఉన్న మరియు అనుభవం ఉన్న డ్రైవర్లను ఉపయోగించాలి.
- పందిళ్ళ వద్ద మరియు ఊరేగింపు సమయాలలో అనుచిత ప్రదర్శనలు, అసభ్య నాట్య ప్రదర్శనలు జరుగకుండా మరియు మద్యం లేదా మత్తు పదార్థాలను సేవించిన వారు లేకుండా ఉండే విధంగా ఉత్సవ నిర్వాహకులు బాధ్యత వహించాలి.
- నిమజ్జన ఊరేగింపుకు అనుమతించిన సమయం, నిమజ్జనకు కేటాయించిన ప్రదేశం మరియు ఊరేగింపునకు కేటాయించిన మార్గములలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి.
- ఊరేగింపు సమయంలో ట్రాఫిక్ ఇబ్బంది కలుగకుండా రద్దీని నివారించేందుకు మరియు భద్రత కొరకు తగినంత మంది కమిటీ సభ్యులు, ఉత్సవ నిర్వాహకులు ఏర్పాటు చేసుకోవాలి.
- పండుగ రోజు నుండి నిమర్జనం వరకు జరిగే పూజలు, వేడుకల సందర్భాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా ప్రజలందరూ వినాయకచవితి పండుగను జరుపుకోవాలని ఎస్పీ కోరారు.

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

అనుమతులు పొందిన

పనులు పూర్తి చేయండి

కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఉపాధిహామీ పథకంలో భాగంగా ఉద్యానవన పనులకు సంబంధించి అనుమతులు పొందిన వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రెవెన్యూ, అభివద్ధి కార్యక్రమాలపై మండల స్థాయి అధికారులతో కలెక్టరేట్ నుండి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యానవన పనులకు సంబంధించి అనుమతులు పొందినచోట వెంటనే మొక్కలు నాటాలన్నారు. వీటికి సంబంధించిన నగదును వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకంలో నిర్దేశించిన లక్ష్యాలను కచ్చితంగా సాధించాలని, సగటు వేతనం పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. రివైజ్డ్ రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్‌కు సంబంధించిన ప్రతిపాదనలను పంపించి వాటికి అనుమతులు పొంది పనులను వేగంగా పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఏపీడీలు ఈ విషయంపై మరింత దష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ పథకం ద్వారా హౌసింగ్ పనిదినాలను 100 శాతం కల్పించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది బయోమెట్రిక్ హాజరు ఉదయం, సాయంత్రం కచ్చితంగా వేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సేవలకు సంబంధించిన నగదులు ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి జమ చేయాలని చెప్పారు. జగనన్న ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాలను నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ భవనాల నిర్మాణాల పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఈ పనులకు సంబంధించిన బిల్లులను వెంటనే అప్లోడ్ చేయాలన్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం, అగ్రికల్చర్, హార్టీకల్చర్, పశు సంవర్ధక శాఖ, జగనన్న పాల వెల్లువ వంటి అంశాలపైనా కలెక్టర్ సమీక్షించారు. ముందుగా ఎలక్షన్, రెవెన్యూ అంశాలపై సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులు వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఒ వెంకటేశ్వర్లు, డిపిఒ జివి నారాయణ రెడ్డి, హౌసింగ్ పీడీ పేరయ్య, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ మర్దన్ అలీ, పంచాయతి రాజ్ ఎస్.ఈ. కొండయ్య పాల్గొన్నారు.